# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక:71 శనివారం 29 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




# మే 9నుంచీ 'జగనన్నకు చెబుదాం'

**కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ సమీక్ష**

**విజయవాడ**

జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వైయస్.జగన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పందన, జగనన్నకు చెబుదాం, పేదలందరికీ ఇళ్లు, జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం, నాడు ? నేడుపై సీఎం సమీక్షించారు. మే 9న ప్రతిష్ఠాత్మకంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ప్రారంభిస్తామని.. దీని కోసం 1902 హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సమీక్షలు చేశామని వెల్లడించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి నా పేరును కలిపారని.. అంటే ఈ కార్యక్రమానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఎంతో ఇట్టే అర్థం అవుతుందన్నారు. స్పందనకు మరింత మెరుగైన రూపమే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమమని చెప్పారు.నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే 'జగనన్నకు చెబుదాం' అని.. ఇండివిడ్యువల్ గ్రీవెన్సెస్‌ను అత్యంత నాణ్యంగా పరిష్కరించడమే దీని ఉద్దేశమన్నారు. హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే.. దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సీఎంఓ, ప్రభుత్వ శాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు. ఈ యూనిట్లను కలెక్టర్లు తప్పనిసరిగా మానిటర్ చేయాలన్నారు. " గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలి. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షణ చేస్తేనే అది సాధ్యం. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లను సీఎంఓ కూడా పర్యవేక్షిస్తుంది. హెల్ప్‌లైన్‌ద్వారా గ్రీవెన్స్ వస్తాయి. వాటిని నిర్దేశిత సమయంలోగా నాణ్యతతో పరిష్కరించాలి. గ్రీవెన్స్ ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది చాలా ముఖ్యమైన విషయం. ఇండివిడ్యువల్, కుటుంబం స్థాయిలో గ్రీవెన్సెస్. రిజిస్టర్ అయిన

02

## లక్నో నుంచి చిత్రకూట్ కు వందేభారత్





**న్యూఢిల్లీ :**

శ్రీరాముడు సతి సీతాదేవి, తమ్ముడు లక్ష్మణుడితో కలిసి వనవాసానికి వెళ్లిన మార్గంగా భక్తులు విశ్వసించే రూట్ లో వందే భారత్ ట్రైన్ ను ప్రారంభించాలని రైల్వే శాఖ భావిస్తోంది. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ కూడా సిద్ధమైంది.ఈ వందే భారత్ ట్రైన్ ను యూపీ రాజధాని లక్నో నుంచి ప్రయాగరాజ్, అయోధ్యల మీదుగా చిత్రకూట్ వరకు నడపనున్నారు. ఈ ప్రయాణ మార్గాన్ని బీజేపీ ఫూల్పూర్ ఎంపీ కేసరి దేవి పటేల్ ప్రతిపాదించారు. ఈ మార్గాన్ని రైల్వే శాఖ కూడా ఆమోదించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మార్గంలో వందే భారత్ సెమీ హై స్పీడ్ ట్రైన్ ను ప్రారంభించడం వల్ల భక్తి పర్యాటకానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నారు. అంతే కాకుండా, యూపీలోని రెండు ప్రధాన నగరాలైన లక్నో, ప్రయాగరాజ్ ల మధ్య వందే భారత్ ను ప్రారంభించినట్లవుతుందని కూడా భావిస్తున్నారు రామాయణం ప్రకారం..

02



## ఎల్ఐసీ ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఎల్ఐసీ ఛైర్మన్‌గా వ్యవహరించిన ఎంఆర్ కుమార్ పదవీ కాలం ఈ ఏడాది మార్చితో పూర్తయిన నేపథ్యంలో మొహంతిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మొహంతి ఎల్ఐసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా, యాక్టింగ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అలాగే, ఎల్ఐసీ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ బీసీ

02

## పాల్ఘర్‌లో సాధువులపై మూకుమ్మడి హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ :**

మహారాష్ట్ర పాల్ఘర్‌లో సాధువులపై మూకమ్మడి దాడి, హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐవిచారణకు అనుమతిచ్చింది. ఘటనపై సీబీఐ విచారణకు అనుమతించాలంటూ షిండే సర్కారు సుప్రీం కోర్టును కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అంతకు ముందు ఉద్ధవ్ థాక్రే సంకీర్ణ ప్రభుత్వం ఘటనపై సీబీఐ దర్యాప్తునకు అంగీకరించలేదు.పాల్ఘఢ్ జిల్లా గడ్చిఛాలె దగ్గర 2020 ఏప్రిల్ 16న రాత్రి సమయంలో ఇద్దరు సాధువులు మహరాజ్ కల్పవృక్షగిరి (70), సుశీల్‌గిరి మహరాజ్ (35), వారి కారు డ్రైవర్ నిలేశ్ తెల్గాడే 30)పై స్థానికులు కర్రలు, రాడ్లు, రాళ్లతో దాడిచేసి చంపేశారు. సాధువులు ఇద్దరూ గుజరాత్‌లోని అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. పిల్లల్ని ఎత్తుకెళ్లే దొంగలుగా



అనుమానించి సాధువులను స్థానికులు చంపేసినట్టు పోలీసులు చెప్పారు. తమ సమక్షంలోనే అల్లరి మూకలు కొట్టి చంపుతున్నా పోలీసులు చోద్యం చూశారు. దీంతో ఈ ఘటనలో ఐదుగురు పోలీసులను సస్పెండ్ చేశారు.ఈ కేసుతో సంబంధమున్న 100 మందికి పైగా నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా వారందరికీ

02

## మే 3 నుంచి ఢిల్లీలో టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**న్యూఢిల్లీ :**

దేశరాజధాని ఢిల్లీలో ఉన్న టీటీడీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఢిల్లీ టీటీడీ ఎల్ఏసీ ప్రెసిడెంట్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మే 3 నుంచి 13 వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. మే 3న అంకురార్పణతో ప్రారంభమై, మే 13న పుష్పయాగంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మే 8న స్వామి వారి కళ్యాణం కూడా ఉంటుందన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆలయంలో లడ్డు కౌంటర్ ఏర్పాటు

02



## కూలిపోయిన రెండు ఆర్మీ హెలికాప్టర్లు

**అలస్కా:**

అమెరికా దేశంలోని అలస్కా నగరంలో యూఎస్ మిలటరీకి చెందిన రెండు హెలికాప్టర్లు కూలిపోయాయి. మిలటరీ శిక్షణలోభాగంగా ఇద్దరు సైనికులతో ప్రయాణిస్తున్న రెండు ఆర్మీ హెలికాప్టర్లు ఒక్క సారిగా కుప్పకూలిపోయాయి.శిక్షణ విమానాలు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన యూఎస్ ఆర్మీ హెలికాప్టర్లలో ఇద్దరు చొప్పున ఉన్నారు. ఈ ఏడాది



ప్రజాతపన prajathapana.com

# మే 9నుంచీ 'జగనన్నకు చెబుదాం'

(మొదటిపేజీ తరువాయి)

గ్రీవెన్సెస్ ఫాలో చేయడం, ప్రభుత్వ సేవలు, పథకాలపై ఎంక్వైరీ, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన కార్యక్రమాలు." అని సీఎం జగన్ వెల్లడించారు.

**అమలు ఇలా ..**

- ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారు:
- వారి గ్రీవెన్స్‌ను సలహాలను నేరుగా తెలియజేయవచ్చు:
- ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కార్యాలయం ఈ గ్రీవెన్స్‌ను నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుంది:
- ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయి:
- అంతేకాక ఇదే హెల్ప్‌లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులనుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటుంది:
- గ్రామ, వార్డు సచివాలయాల్లో వాలంటీర్లు ప్రతి ఇంటినీ సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి అవగాహన కల్పిస్తారు.
- ఈ హెల్ప్‌లైన్‌ను వినియోగించుకునేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తారు:
- జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమల్లో మూడు కీలక యంత్రాంగాల ఉంటాయి:
- సీఎం కార్యాలయం నుంచి మండల కార్యాలయాల వరకూ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయి.
- ప్రతి జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారులుప్రత్యేకాధికారులుగా ఉంటారు:
- క్రమం తప్పకుండా ఆయా జిల్లాలను వీరు సందర్శించి పర్యవేక్షిస్తారు:
- ప్రతి 15 రోజులకోసారి సంబంధిత జిల్లాలను పర్యవేక్షిస్తారు.
- కలెక్టర్లతో కలిపి జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలును పర్యవేక్షిస్తారు.
- సమస్యల పరిష్కారాల తీరును రాండమ్‌గా చెక్‌చేస్తారు.
- ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ల పనితీరును పర్యవేక్షిస్తారు.
- ఎక్కడైనా సమస్య పరిష్కారం పట్ల సంతృప్తి లేకపోతే.. దాన్ని తిరిగి ఓపెన్ చేస్తారు.
- ఎస్ఎంఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా దాన్ని తిరిగి తెరుస్తారు.
- పరిష్కార తీరుపై పూర్తిస్థాయిలో సమీక్ష చేస్తారు.
- చీఫ్‌సెక్రటరీ, సీఎంఓ, డీజీపీతో కలిసి రెగ్యులర్‌గా మానిటర్ చేస్తారు.
- ప్రతి 15 రోజులకోసారి పూర్తిస్థాయిలో సమీక్ష ఉంటుంది:
- ప్రతి కలెక్టర్‌కు రూ.3 కోట్ల రూపాయలను తక్షణ నిధులుగా ప్రభుత్వం ఇస్తుంది:
- అవసరమైన చోట.. ఈ డబ్బును ఖర్చు చేయవచ్చు :
- వీటిని ఖర్చు చేసే అధికారం కలెక్టర్‌కు ఇస్తున్నాం:
- దీనివల్ల వేగవంతంగా గ్రీవెన్స్ పరిష్కారంలో డెలివరీ మెకానిజం ఉంటుంది:
- అంతేకాకుండా గ్రామ స్థాయిలోని సచివాలయాలు, ఆర్బీకేలు, అంగన్‌వాడీలు, విలేజ్‌క్లినిక్స్.. అవన్నీకూడా సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్న అంశంపైన కూడా దృష్టిపెడతారు. ఇవి సక్రమంగా పనిచేస్తే చాలావరకు సమస్యలు సమసిపోతాయి:

# 'గోషామహల్"లో రాజుకున్న రాజకీయం

**టీడీపీ వైపు రాజాసింగ్ చూపు**

**సైకిల్ ఎక్కేందుకు చర్చలు**

**ఇప్పటికే ముఖ్యనేతలతో భేటీ**

**మూడు సీట్లు గెలిపిస్తానని ప్రతిపాదన**

**బహిష్కరణ తర్వాత పట్టించుకోని బీజేపీ**

**హైదరాబాద్ :**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ నగర రాజకీయాల్లో సరికొత్త మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గోషామహల్ నియోజవర్గంలో సైతం రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు స్థానికంగా రాజకీయ వేడిని పెంచాయి. బీజేపీ నుంచి సస్పెండ్ చేసి ఆరు నెలలు దాటినా ఇప్పటికీ ఆ పార్టీ అధిష్ఠానం తనను పట్టించుకోకపోవడంతో పార్టీ మారే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆయన త్వరలో తనకు రాజకీయ భిక్ష పెట్టిన టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడితో చర్చ

రాజాసింగ్ 2009లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేసి 2009 నుంచి 2014 వరకు కార్పొరేటర్‌గా పనిచేశారు. అనంతరం బీజేపీలో చేరి 2014లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గోషామహల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ముఖేష్‌గౌడ్‌పై 46,793 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భారతీయ జనతా పార్టీ



నుంచి పోటీ చేసి టీఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్ రాథోడ్‌పై 17,734 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఓ వర్గంపై ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా ఆయన జైలుకు వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ అధిష్ఠానం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. సస్పెండై ఆరు నెలలు అవుతున్నా సస్పెన్షన్ ఎత్తివేతపై బీజేపీ అధినాయకత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో ఆయన తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆయన రెండు రోజుల క్రితం వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపినట్లు సమాచారం. మరో రెండుమూడు రోజుల్లో రాజాసింగ్‌కు మార్గం సుగమం అవుతుందని, గోషామహాల్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తన అనుచరులతో టీడీపీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు జోరుగా చర్చ సాగుతోంది.

## మరో మూడు సీట్లు గెలిపిస్తా..

టీడీపీలో చేరిన తర్వాత గోషామహల్ నియోజకవర్గంతోపాటు మరో మూడు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని రాజాసింగ్ పార్టీ అధినేతలకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆ పార్టీ ముఖ్య నేత ఒకరు పార్టీ జాతీయ నాయకత్వంతో మాట్లాడి రెండుమూడు రోజుల్లో పార్టీలోకి ఆహ్వానించేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పినట్లు రాజాసింగ్ అనుచరులు చర్చించుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. టీడీపీ నుంచి రాజాసింగ్ బరిలోకి దిగితే బీజేపీ నుంచి బేగంబజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ లేదా మాజీ మంత్రి దివంగత నేత ముఖేష్‌గౌడ్ తనయుడు విక్రమ్ గౌడ్‌కు టికెట్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్ టీడీపీలో చేరిన అనంతరం గోషామహాల్ నియోజకవర్గంలోని బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు రాజాసింగ్ అనుచరులు ఎంతమంది ఆయనకు సహకరిస్తారనే దానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.

**తాజా నిర్ణయం కలిసొచ్చేనా?**

టీడీపీ నుంచి గోషామహల్ నియోజకవర్గంలో రాజాసింగ్ పోటీ చేయాలని సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ, హిందూ సంస్థల్లో పనిచేస్తున్న వారు ఏమేరకు రాజాసింగ్‌కు సహకరిస్తారనేది కూడా కీలకంగా మారనుంది. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్ తన అనుచరులకు ఎలాంటి సహకారం అందించలేదనే ఆరోపణలు మూట కట్టుకున్నారు. బీజేపీయేతర పార్టీలోకి వెళితే వారు ఏమేరకు కలిసొస్తారు అన్నదానిపై కూడా అనుమానాలు లేకపోలేదు. ఆయన తన సొంతగూటి(టీడీపీ)లోకి చేరితే రాష్ట్రంలో ఆ పార్టీకి కూడా మైలేజీ పెరుగుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. కొన్ని నియోజకవర్గాల్లో రాజాసింగ్ ప్రచారంతో బీజేపీ ఓటు బ్యాంకుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, గోషామహల్, ముషీరాబాద్ తదితర నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం కే సాధ్యం

**జగన్ జైల్ కు వెళ్లడం ఖాయం**

**2024 లో గెలిచేది తెలుగుదేశమే**

**టిడిపిపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్**

**నందవరం**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర లో అభివృద్దే మన బలం అన్నారు. యువగలం పాదయాత్ర శుక్రవారం ఉదయం ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలం లోకి అడుగుపెటింది. ఇబ్రహీంపురం,కొట్టాల,మాచపురం గ్రామాల మీదుగా నందవరం చేరుకుంది. మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగింది. పొలాల్లో పనిచేస్తున్నటువంటి రైతులను లోకేష్ పలకరిస్తు రైతులు పడుతున్న ఇబందులను ఆరా తీసి మీ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు భరోసా ఇస్తూ ముందుకు సాగారు. భోజన విరామ సమయంలో మాచపురం గ్రామం దగ్గర ఏర్పాటు చేసిన రైతుల తో ముఖాముఖీ నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న సాగు,తాగునీటి,నిత్యావసర సరుకుల ధరలు



పెరుగుదల సమస్యలను పరిష్కరించాలని కోరాగా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యంగా రైతులకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మోటర్లకు మీటర్లు బిగించి రైతులను నిలువునా మోసం చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని సాగనంపుదాము అని పిలుపునిచ్చారు. ఒక పక్క సంక్షేమం అంటూ మరో పక్క ధరలు పెంచి అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయాని త్వరలో జగన్ జైల్ కు పోవడం ఖాయమని చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాదయాత్ర కు జన నీరాజనం పట్టారు.

# లక్నో నుంచి చిత్రకూట్ కు వందేభారత్

(మొదటిపేజీ తరువాయి)

సాధారణంగా శ్రీరాముడి వనవాస మార్గాన్ని అయోధ్య నుంచి శ్రీలంక వరకు సీతామాత, లక్ష్మణుడితో కలిసి శ్రీరాముడు నడిచిన మార్గాన్ని శ్రీరాముడి వనవాస మార్గంగా భావిస్తారు. కానీ యూపీలో అయోధ్య నుంచి ప్రయాగరాజ్ లోని శ్రీవెంగపూర్ మీదుగా చిత్ర కూట్ వరకు శ్రీరాముడు నడిచాడని విశ్వసిస్తారు. ఈ మార్గంలో వెళ్తున్న సమయంలోనే శ్రీరాముడి జీవితంలో ఎన్నో ముఖ్యమైన ఘటనలు చోటు చేసుకున్నాయని విశ్వసిస్తారు. అందువల్ల ఆ మార్గంలో వందే భారత్ ట్రైన్ ను ప్రారంభించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 15 వందే భారత్ ట్రైన్స్ నడుస్తున్నాయి. 2023 చివరి నాటికి వాటి సంఖ్యను 75 కి పెంచుతామని ఇటీవల ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రతిపాదిత వందే భారత్ ట్రైన్ రూట్స్ ను రైల్వే శాఖ పరిశీలిస్తోందని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాగరాజ్ – లక్నో – గోరఖ్ పూర్ మార్గంలో కూడా ఒక వందే భారత్ ను ప్రారంభించాన్న ప్రతిపాదన రైల్వే శాఖ వద్ద ఉంది.

# ఎల్ఐసీ ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి

(మొదటిపేజీ తరువాయి)

పట్నాయక్‌ను ఐఆర్‌డీఏఐ (లైఫ్) మెంబర్‌గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో డైరెక్టర్ల నియామకాల బాధ్యత చూసే ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూషన్స్ బ్యూరో మొహంతీ పేరును గత నెల కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ నియామకానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఎల్ఐసీ ఛైర్మన్ పదవీ కాలాన్ని 62 ఏళ్లకు పొడిగిస్తూ కేంద్రం 2021లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (స్టాఫ్) రెగ్యులేషన్స్, 1960 చట్టానికి సవరణలు చేసింది. దీంతో మొహంతి 62 ఏళ్ల వయసు వరకు అంటే 2025 జూన్ 7 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. మరోవైపు బీసీ పట్నాయక్ సైతం 62 ఏళ్ల వయసు వరకు కొనసాగనున్నారు.

# పాల్ఘర్‌లో సాధువులపై మూకుమ్మడి హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

ఎప్పుడో బెయిల్ కూడా లభించింది. మరోవైపు ఈ కేసులో సీఐడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 4500 పేజీల ఛార్జ్‌షీటులో 165 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేశారు. వీరిలో 11 మంది బాల నేరస్థులు కూడా ఉన్నారు. ఘటనపై దర్యాప్తు నివేదికను అందజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు గతంలోనే ఆదేశించింది. ఈ దాడి పోలీసుల సమక్షంలోనే జరిగినా.. స్పందించ లేదంటూ దాఖలైన ఓ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఈవిధంగా స్పందించింది. పుకార్లు ఎవరు సృష్టించారు? అంత పెద్ద సంఖ్యలో జనం అక్కడ ఎలా గుమికూడారనే విషయాలపై లోతుగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని నాడు బీజేపీ, హిందూ సంస్థలు డిమాండ్ చేశాయి.

# మే 3 నుంచి ఢిల్లీలో టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు భవన్‌లలో సమాచార కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహన సేవలు కూడా ఉన్నాయన్నారు. శ్రీవారి 'చక్రస్నానం' యమున ఘాట్‌లో జరుగుతుందని వెల్లడించారు.

ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. యాగశాల నిర్మాణం పూర్తయిందని.. మే 8న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయంలో వెంకటేశ్వర స్వామి కార్యక్రమాలకే పరిమితం చేయమని సూచించారన్నారు. అందుకే ఇది వరకటిలా ఇతర ఆలయాల కార్యక్రమాలు చేపట్టడం లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఉన్న ఏపీ భవన్‌లో టీటీడీ సమాచార కేంద్రాన్ని కొవిడ్ కారణంగా తీసివేశామని.. టీటీడీ ఛైర్మన్, ఈఓతో మాట్లాడి మళ్లీ పునరుద్ధరించే ఏర్పాటు చేస్తామన్నారు. జమ్ములో టీటీడీ ఆలయ నిర్మాణం జూన్ నాటికి పూర్తవుతుందని.. జూన్ 3 నుంచి 6 మధ్యలో ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. జమ్ము టీటీడీ ఆలయంలో జూన్ 3న కుంభాభిషేకంతో మొదలై 8న విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.

# కూలిపోయిన రెండు ఆర్మీ హెలికాప్టర్లు

(మొదటిపేజీ తరువాయి)

అలస్కారాష్ట్రంలో రెండు సైనిక హెలికాప్టర్లు ప్రమాదానికి గురవడం రెండోసారి. ఆర్మీ హెలికాప్టర్ల ప్రమాదం గురించి ఎలాంటి సమాచారం అందలేదని యూఎస్ ఆర్మీ అలస్కా ప్రతినిధి జాన్ పెన్నెల్ చెప్పారు. హెలికాప్టర్ల ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్నామని, సమాచారం అందిన తర్వాత మరిన్ని వివరాలు అందజేస్తామని ఆర్మీ అధికారులు చెప్పారు. ఫిబ్రవరి నెలలో టాకీత్నా నుంచి టేకాఫ్ అయిన తర్వాత అపాచీ హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు సైనికులు గాయపడ్డారు.

# జీపీఎఫ్ నిధులు ప్రభుత్వ బిక్ష కాదు

**విజయవాడ :**

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ మరోసారి జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జీపీఎఫ్ నిధుల విడుదలపై సూర్యనారాయణ మాట్లాడుతూ.. జీపీఎఫ్ నిధుల విడుదల అనేది ప్రభుత్వ బిక్ష కాదని.. అది ప్రభుత్వ ఉద్యోగుల సొమ్ము అని స్పష్టం చేశారు. దానిని తిరిగి చెల్లించి ఏదో మేలు చేసినట్టుగా ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. అసలు ఆ సొమ్మును ముట్టుకునే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఉద్యోగుల జీత భత్యాలకు తగినట్టుగా కొంత సొమ్మును ఉద్యోగులు ప్రభుత్వం వద్దే దాచుకుంటున్నారని తెలిపారు. పబ్లిక్ ఖాతాలో జమ అయిన సొమ్మును వినియోగించుకునే హక్కు శాసనసభకు కూడా లేదని అన్నారు. ప్రభుత్వానిది ఒక బ్యాంకు నిర్వహించే పాత్ర మాత్రమే ఉంటుందని చెప్పారు. అలాంటిది ప్రభుత్వం ఉద్యోగులకు తెలియకుండా వారి ఖాతాల నుంచి ఎలా తేసేసుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మార్చి నెలలో ఉద్యోగుల ఖాతాల నుంచి వందల కోట్లు తీసేసుకున్నారని తెలిపారు. భారతీయ శిక్షా స్మృతి ప్రకారం ఇది నేరమని చెప్పుకొచ్చారు. దీనిపై అకౌంటెంట్ జనరల్‌ను కూడా కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. 2022 జూన్‌లో ఏపీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని అన్నారు. కొందరు ఉద్యోగ సంఘాల నేతలు జీపీఎఫ్ ఖాతాల నుంచి డబ్బులు తీసేయడం సాంకేతిక తప్పిదం అని చెప్పారన్నారు. వ్యక్తుల బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేసి అందులోని సొమ్మును తేసేసుకోడం కూడా నేరమే అని అన్నారు. ప్రభుత్వం కూడా సాంకేతిక తప్పిదం అని చెప్పిందని గుర్తుచేశారు. ఈ వ్యవహారం పై విచారణ చేసి ఎవరిది తప్పిదం అని తేల్చారని ప్రశ్నించారు. ఇంకా ఆ నేరం అలాగే ఉందన్నారు

# దూకుడు పెంచిన సీబీఐ

**కడప :**

మాజీ మంత్రి వివేక హత్య కేసులో సీబీఐ దూకుడుగా విచారణ జరుపుతోంది. వివేకకు పీఏగా ఉన్న కృష్ణారెడ్డిని ప్రశ్నిస్తున్నారు సీబీఐ అధికారులు. వివేక హత్య తర్వాత లెటర్, మొబైల్ దాయడంలో ఆయనదే ప్రధాన పాత్ర అని అవినాష్ రెడ్డి ఆరోపిస్తున్నారు. కడప నుంచి పులివెందుల వచ్చిన సీబీఐ అధికారులు వివేక పీఏ కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లారు. ఆ విషయాన్ని గ్రహించిన ఆయన ఇంటి నుంచి బయటకు రాలేదు. తలుపులు కూడా తీయలేదు. ఆయన స్పందన కోసం సీబీఐ అధికారులు చాలా సమయం అక్కడే ఉన్నారు. కాసేపటి తర్వాత కృష్ణారెడ్డే వచ్చి తలుపు తీశారు. లోపలికి వెళ్లిన సీబీఐ అధికారులు ఆయన్ని ప్రశ్నించారు. కృష్ణారెడ్డి ఓ టీవీఛానల్‌తో మాట్లాడుతూ సంచలన కామెంట్స్ చేశారు. వివేకానందరెడ్డి చనిపోయారని సునీత, రాజశేఖర్ రెడ్డికి ఫోన్ చేస్తే... ఏం జరిగింది ఎలా జరిగిందో అని ఆరా తీయకుండా ఓకే అని ఫోన్ పెట్టేశారన్నారు. ఆ రోజు ఉదయం ఐదున్నరకు వివేకా ఇంటికి వెళ్లానని అన్నారు. అక్కడే ఉన్న ముందు గేట్ ఓపెన్ అయి ఉందని... అది గమనించి లోపలికి వెళ్లానని అన్నారు. అప్పటికీ వివేకా లేవలేదని తెలిపారు. పడుకున్నారేమో అని మళ్లీ నేను బయటకు వచ్చేశానని... ఆయన భార్య సౌభాగ్యకు ఫోన్ చేశానని తెలిపారు. నైట్ లేట్‌గా వచ్చారని ఇంకా కాసేపు పడుకోనిలే అన్నారని వివరించారు. ఇంతలో వంట మనిషి వచ్చినట్టు చెప్పారు. కాసేపు వెయిట్ చేసినా ఆయన ఇంకా లేవలేదు. మళ్లీ లేపలేదు ఎందుకని తిడతారని వెనుక నుంచి వెళ్లి పిలిచామన్నారు. అప్పటికే రంగన్న ముందు గేట్ వద్ద పడుకొని ఉన్నారని మా అలికిడి విని లేచారన్నారు. ఆయన బయటకు వెళ్లి పరుగెత్తుకొని వచ్చి సార్ పడిపోయాడని చెప్పాడు. లోపలికి వెళ్లి చూస్తే రక్తంతో నిండిపోయింది. బాత్రూమ్‌లోకి వెళ్లి చూస్తే వివేక పడిపోయి ఉన్నారు. నాడి చూసి చనిపోయినట్టు గుర్తించామన్నారు. బయటకు వచ్చి నర్రెడ్డి రాజశేఖర్‌కు ఫోన్ చేశామన్నారు. అహా అని చెప్పి ఫోన్ పెట్టేశారని అన్నారు. అలా ఆ ఇంట్లో ఓ చోట ఫోన్ కనిపించదని దాన్ని జేబులో పెట్టుకున్నానని చెప్పారు కృష్ణారెడ్డి. వీల్ చైర్ వద్ద పేపర్ పడి ఉందన్నారు. ఓపెన్ చేస్తే తెలుగులో ఉందన్నారు. మళ్లీ ఈ విషయాన్ని రాజశేఖర్‌కు చెప్పామన్నారు. ఆ లెటర్‌ను దాచిపెట్టమన్నారని తెలిపారు. పోలీసులతో సమస్య అవుతుందంటే... నేను వచ్చి చెప్పుకుంటాలే అన్నారని వివరించారు. అక్కడి కాసేపటికి అవినాష్ రెడ్డి వచ్చారన్నారు కృష్ణారెడ్డి. వాళ్లకు విషయం చెప్పానన్నారు. ఇంతలో సీఐ వచ్చారని ఆయన వెనుకాలే గంగిరెడ్డి వచ్చారని తెలిపారు. వచ్చీరాగానే సార్ వామ్‌టింగ్ చేసుకున్నారేంటీ అని అన్నాడని తెలిపారు. ఇంతలా రక్తం ఉంటే వాంతులు అంటారేంటీ అని అడిగానని పేర్కొన్నారు. బాత్రూమ్‌లోకి వెళ్లి చూసి రక్తం చింది ఉందేంటీ అని అడిగితే కమోడ్‌కు కొట్టుకొని రక్తం వచ్చి ఉంటుందిలే అని సర్ది చెప్పాడని వివరించారు. పోలీస్ కంప్లైంట్ ఇద్దామంటే వద్దని కూడా చెప్పారన్నారు. ఇంతలో రాజశేఖర్ రెడ్డి ఫోన్ చేస్తే గంగిరెడ్డితో జరిగిన సంభాషణ గురించి చెప్తే... పక్కనే ఉన్న సీఐకి ఫోన్ ఇమ్మని చెప్పారని కృష్ణారెడ్డి తెలిపారు. కొద్ది సేపటికి గంగిరెడ్డి ఇనాయతుల్లాకు పిలిచి.. నీళ్లు తీసుకురమ్మని చెప్పారు. పని మనిషి లక్ష్మి వచ్చి ఆ రక్తం తుడుస్తూ కళ్లు తిరుగుతున్నాయని వెళ్లిపోయారన్నారు. తర్వాత మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి రక్తాన్ని తుడిచారన్నారు.తాము జైల్లో ఉన్నప్పుడు సునీత రాజశేఖర్ రెడ్డి వచ్చి చూసి వెళ్లేవాళ్లని చెప్పారు కృష్ణారెడ్డి. గంగిరెడ్డి, తనతో వేర్వేరుగా మాట్లాడేవారన్నారు. తర్వాత ఓసారి ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత నన్ను టార్గెట్ చేశారన్నారు. నా బిడ్డను కూడా టెన్షన్ పెట్టారన్నారు. తర్వాత తానే మాట్లాడి వాళ్ల ఆఫీస్‌కు వెళ్లి మాట్లాడామన్నారు. వెళ్లిన వెంటనే సునీత తీసుకున్నారని తెలిపారు. అక్కడ చాలా ప్రశ్నలు అడిగారన్నారు. ఎవరైనా బెదిరిస్తే చెప్పమన్నారు. రాంసింగ్‌కు సహకరించాలని చెప్పారు. ఓ దశలో సునీత తనపై కోప్పడిందని... అప్పుడు రాజశేఖర్‌రెడ్డి శాంతింపజేశారన్నారు. అప్పుడే ఆయన సహకరించకుంటే నువ్వు జైలుకు వెళ్తావని రాజేశేఖర్ రెడ్డితో సునీత అన్నట్టు చెప్పారు కృష్ణారెడ్డి. టీవీ చానల్స్‌తో చెప్పిన విషయాలన్నీ కృష్ణారెడ్డి సీబీఐ అధికారులుకు చెప్పే అవకాశం ఉంది.

# ఏపీలో 2014 కూటమి...?

**విజయవాడ :**

రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్నది నానుడి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు ఆ నానుడికి అద్దంపట్టేవిగానే ఉన్నాయి. దాదాపు ఐదేళ్ల కిందట మైత్రీ బంధాన్ని తెంచుకున్న బీజేపీ తెలుగుదేశం పార్టీలు మళ్లీ దగ్గరవ్వడానికి ప్రయత్నిస్తున్నాయా? అంటే ఔననే సమాధానమే వస్తోంది. ఏపీలో తెలుగుదేశంతో మైత్రి బీజేపీకి తెలంగాణలో రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందన్నది కమలం పార్టీ భావన. అలాగే ఏపీలో బీజేపీతో మైత్రి అధికార వైసీపీని ఇబ్బందుల్లో నెట్టి విజయాన్ని నల్లేరు మీద బండి నడక చేసుకోవడానికి దోహదపడుతుందని తెలుగుదేశం భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే తెలంగాణ బీజేపీ నాయకత్వం ఏపీలో తెలుగుదేశంతో పార్టీ పొత్తు కోరుకుంటోంది. ఇదే విషయాన్ని తెలంగాణ బీజేపీ నాయకత్వం పార్టీ అగ్రనాయకత్వానికి చేరవేసిందని పార్టీ శ్రేణులో అంటున్నాయి.తెలంగాణలో కమలం పార్టీ అధికారం చేపట్టాలంటే తెదేపా సహకారం అవసరం అని బీజేపీ అగ్రనాయకత్వం కూడా గుర్తించిందని చెబుతున్నారు. ఇక అదే సమయంలో ఏపీలో ఇప్పటికే తెలుగుదేశం, జనసేనల మధ్య అప్రకటిత పొత్తు కొనసాగుతోంది. అదే సమయంలో బీజేపీ, జనసేనల మధ్య అధికారికంగా మైత్రి ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా తెలుగుదేశంతో కలవడం ఉభయతారకంగా ఉంటుందన్న అభిప్రాయం కమలం అగ్రనాయకత్వంలో కలిగిందని అంటున్నారు. ఆ కారణంగానే ఏపీలో హటాత్తుగా వైసీపీపై బీజేపీ దూరాన్ని పాటిస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ఇంత కాలం.. వైసీపీ ఉ అంటే ఉ, ఉహూ అంటే ఉహూ అన్నట్లుగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం వ్యవహరించినా ఆ పార్టీ అధిష్ఠానం చూసీ చూడనట్లు వదిలేసింది. అయితే ఇటీవలి కాలంలో అటు బీజేపీ అగ్రనాయకత్వంలోనూ, ఇటు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వంలోనూ చెప్పుకోదగ్గ మార్పు కనిపించింది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, విధానాలపై అటు బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులూ కూడా ఘాటు విమర్శలతో చెలరేగిపోతున్నారు. సరిగ్గా అదే సమయంలో తెలుగుదేశం కూడా.. ఇటీవలి కాలంలో బీజేపీ విధానాలకు సంబంధించి ఎటువంటి విమర్శలూ చేయలేదు. జాతీయ స్థాయిలో బీజేపీయేతర కూటమి ఏర్పాట్ల విషయంలోనూ జోక్యం చేసుకోలేదు. తాజాగా ఒక జాతీయ టీవీ చానెల్ నిర్వహించిన సదస్సులో తెలుగుదేశం అధినేత చంద్రబాబు బీజేపీ మోడల్ అభివృద్ధికి, ప్రధాని మోడీ విజన్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించేశారు. పనిలో పనిగా గతంలో ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావడానికీ, బీజేపీతో తెగతెంపులు చేసుకోవడానికి విభేదాలు కారణం కాదనీ, సెంటిమెంటుగా మారిన ప్రత్యేక హోదా అంశమేననీ కుండ బద్దలు కొట్టేశారు. దీంతో ఇరు పార్టీల మధ్యా సఖ్యతకు అధికారిక ప్రకటనే తరువాయి అంటూ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే రాష్ట్రంలో జనసేన, బీజేపీలు తెలుగుదేశం పార్టీతో కలవడం అన్న ఊహే జగన్ సర్కార్ కాళ్ల కింద భూమిని కదిలించేస్తోంది.అందుకే గతంలో హస్తినలో ఒక కార్యక్రమంలో మోడీ స్వయంగా చంద్రబాబును పలకరించి కొద్ది సేపు ప్రత్యేకంగా మాట్లాడిన సందర్భంలో ఉలిక్కిపడింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు, సకల శాఖల మంత్రిగా వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణా రెడ్డి భుజాలు తడుముకున్నారు. మొత్తంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయన్నఅభిప్రాయమే వ్యక్తమౌతోంది. ఈ మార్పు కచ్చితంగా అధికార వైసీపీకి ప్రమాద ఘంటికలు మోగిస్తోందని అంటున్నారు.

## టీడీపీ సర్పంచ్ కు వైకాపా నేత కౌంటర్

**ఏలూరు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం పెద్ద పాలపర్రు గ్రామం లో, టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, వైసీపీ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో వైకాపా నేత గంట సంధ్య, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తీసుకువచ్చిన నిధుల గురించి మీకు తెలియదా నియోజకవర్గ నాలుగు మండలాల్లో ప్రత్యేక బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు, ఇది మీకు కనిపించటం లేదా అని ఆమె ప్రశ్నించారు, నిధులు గురించి ఆవిడ వివరించారు, ఎలిమెంటరీ స్కూల్ కి 10 లక్షల 65 వేల రూపాయలు, సిమెంట్ రోడ్డు కి 18 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 78 లక్షలు, మండల పరిషత్తు ద్వారా రోడ్డుకు రెండు లక్షల రూపాయలు, జగనన్న లే అవుట్ కాలనీకి పైపులైన్ కలెక్షన్ కి నాలుగు లక్షలు , గ్రామ సచివాలయానికి 40 లక్షలు, రైతు భరోసా కేంద్రానికి 21 లక్షలు, హెల్త్ సెంటర్ కి 18 లక్షలు, జగనన్న ఇంటి స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఒక కోటి 1,46 వేల రూపాయలు ఖర్చుపెట్టి మూడు ఎకరాల 65 సెంట్లు భూమిని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించి అర్హులైన నిరుపేదలకు సెంటున్నర చొప్పున 135 మందికి లబ్ధిదారులకు కేటాయించి ఇవ్వడం జరిగినది, సొంత స్థలం ఉన్న వారికి 79 మందికి ఇంటిలోనుగా , 1,80,000 రూపాయలు, ఒక్కొక్క కుటుంబానికి మంజూరు చేయడమైనది పెదపాలపురం గ్రామము నుండి చిన్న ప్రత్తిపాడు వరకు 25 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తారు రోడ్డు వేయించాను అన్నారు, మూడు సంవత్సరాల్లో 75 మంది కొత్తవారికి పెన్షన్లు ఇచ్చినాము, డ్వాక్రా ఆసరా486 మందికి 78 లక్షల రూపాయలు ఇచ్చినాము, ఎస్సీ స్మశాన వాటిక జి.ఎస్.పి పెట్టి ఐదు లక్షల రోడ్డు గ్రాండ్ ఇచ్చాము 2019 సంవత్సరం నుండి 2022 వరకు పెదపాలపర్రు గ్రామ అభివృద్ధికి వివిధ రకాలుగా సంక్షేమ పథకాల కింద మొత్తం 8 కోట్లు రూపాయలు నిధులు ఇచ్చామని ఈ విషయాలు ఆ గ్రామ సర్పంచికి తెలియదా ఇకనైనా విషయాలను తెలుసుకుని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆమె హెచ్చరించారు వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాల్లో 98% అభివృద్ధి సాధించాం విమర్శించే ముందు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని మీడియా ముఖంగా తెలియజేశారు

## ప్రైవేటు యూనివర్సిటీలకు కాంగ్రెస్ వ్యతిరేకం

**హైదరాబాద్**

2018లో 5 ప్రైవేటు యూనివర్సిటీ లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2021లో మళ్ళీ 6 యూనివర్సిటీ చేర్చుతూ బిల్ పాస్ చేసింది. యూనివర్సిటీ బిల్ గవర్నర్ ఆమోదించిన తర్వాత కొత్త యూనివర్సిటీ లకు పర్మిషన్ ఇవ్వాలి. పర్మిషన్ లేని యూనివర్సిటీల ఫంక్షనింగ్ ఆపాల్సిన బాధ్యత విద్యాశాఖ దే నని ఎన్ ఎస్ యూ ఐ కాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గవర్నర్ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ అనుమతి తో యూనివర్సిటీ ఫంక్షనింగ్ ఎలా చేస్తారు. గురునానక్ యూనివర్సిటీ , శ్రీనిధి యూనివర్సిటీ లు పర్మిషన్ లేకున్నా అడ్మిషన్లు తీసుకున్నారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం తో ప్రైవేటు యూనివర్సిటీ లు మోసం చేస్తున్నాయి. రాజ్ భవన్ ముందు ధర్నా చేయాలని ప్రైవేటు యూనివర్సిటీ విద్యార్థులను యూనివర్సిటీ యాజమాన్యం రెచ్చగొడుతుంది. ఇంత జరుగుతుంటె విద్యాశాఖ మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారు. యూనివర్సిటీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు యూనివర్సిటీ లలో చేరిన విద్యార్థులను ఇతర యూనివర్సిటీ లలో చేరేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి. గురునానక్ ,శ్రీనిధి యూనివర్సిటీ ల పై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. బీజేపీ, బీఆర్ఎస్ కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుంది. ప్రభుత్వం నుంచి స్పందన రాకుంటె మే 2న సబితా ఇంద్రారెడ్డి ఇంటి ముట్టడి చేపడుతాం. ప్రైవేటు యూనివర్సిటీలకు కాంగ్రెస్ వ్యతిరేకమని అయన అన్నారు.

# గేర్ మార్చిన బీజేపీ

**రాజమండ్రి :**

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ దూకుడు ప్రదర్శించాలని బీజేపీ నిర్ణయించింది. వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో గేర్ మారుస్తోంది. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంపై పోరుబాటుకు కార్యాచరణను రెడీ చేసింది. అంశాల వారీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్నర్ చేయాలన్నది కమలనాథుల ఆలోచన. నలుగురు నేతలతో కీలక కమిటీని నియమించిన పార్టీ పెద్దలు.. వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించి ప్రత్యేకంగా ఛార్జిషీట్లు తయారు చేయబోతున్నారు. మద్యం, ఇసుక, మట్టి, విద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ మీటర్లు.. ట్రాన్స్‌ఫార్మర్లు.. ఆర్డీఎస్, భూ ఆక్రమణలు, మైనింగ్, కాంట్రాక్టులు, పోలవరం, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, సెంటు భూమి పథకంలో అక్రమాలు.. వైజాగ్‌లో భూ కబ్జాలు.. రిషికొండలో అక్రమాలు తదితర అంశాలను బీజేపీ ఎంపిక చేసుకుంది. వీటన్నింటిపైనా ఛార్జిషీట్లు తయారు చేయబోతున్నారు బీజేపీ నేతలు. ఉద్యమకార్యాచరణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేందుకు కమలనాథులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఈ సరికొత్త ఉద్యమం కోసం వచ్చే రెండు మూడు రోజుల్లో విజయవాడలో బీజేపీ ముఖ్య నేతలు సమావేశం అవుతున్నారు.వైసీపీపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమైన బీజేపీ ప్రభుత్వంపై ఛార్జిషీట్లు వేయనుంది. ఇందుకోసం 11 మంది బీజేపీ సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేసింది. అలాగే నలుగురు బీజేపీ ముఖ్యులతో ప్రత్యేక కమిటీ రూపొందించింది. కీలక కమిటీలో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఉన్నారు. అలాగే పురందేశ్వరి, సత్యకుమార్, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. గ్రామం, మండలం, జిల్లా, జోన్, రాష్ట్ర స్థాయిల్లో కూడా బీజేపీ ఛార్జిషీట్ల కమిటీలు వేయనున్నారు. మే 5 నుంచి 15 వరకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఛార్జిషీట్‌లతో వైసీపీ ప్రభుత్వంపై ఫిర్యాదు చేయాలని బీజేపీ నిర్ణయించింది.

## సోనియాగాంధీ విషకన్య- బసన్‌గౌడ యత్నాల్

**బెంగళూరు:**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల దాడి పెరుగుతోంది. వ్యక్తిగత విమర్శలు సైతం తారాస్థాయికి చేరుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ విషపూరిత పామని కాటుకు గురైతే ఎంతటి వారైనా మరణించక తప్పదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గురువారం చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీజేపీ మండిపడిన కొద్దిసేపటికే, బీజేపీ నేతలు సైతం వివాదాస్పద వ్యాఖ్యలకు దిగారు. సోనియాగాంధీ విషకన్య అంటూ కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే బసన్‌గౌడ యత్నాల్ శుక్రవారంనాడు సంచలన వ్యాఖ్యలు చేశారు.

మండిపడ్డ కాంగ్రెస్

కాగా, సోనియాగాంధీని 'విషకన్య' అంటూ బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ అంశంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఏమి చెబుతారో ప్రజలు తెలుసుకోగోరుతున్నారని ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘెల్ అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తప్పుపట్టారు.

## అనంతపురం జిల్లా వైసీపీలో రెండు వర్గాల మధ్య వర్గపోరు

**అనంతపురం:**

జిల్లాలోని శింగనమల వైసీపీలో రెండు వర్గాల మధ్య ఏర్పడిన వర్గపోరు ఉద్రిక్తతకు దారి తీసింది. అధికార పార్టీ సభ్యులు పరస్పరం ఘర్షణకు దిగారు. ఉపాధి పనుల విషయంలో ఈ గొడవ చోటుచేసుకుంది. శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం దంతలపల్లిలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఉపాధి పనుల విషయంలో దంతలపల్లి వైసీపీలోని రెండు వర్గాలు వాగ్వాదానికి దిగారు. ఈ ఘర్షణలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు బాల వెంకటరెడ్డి, బోగాతి నారాయణరెడ్డి వర్గీయుడు సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. ఘర్షణపై ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. విషయం తెలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యల్లనూరు మండలంలో కొంతమంది నాయకుల స్వార్థ ప్రయోజనాలు కోసం గ్రామాల్లో కక్ష్యలు రేపుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆటవిక రాజ్యం నడుస్తుందని... పుట్లూరు,యల్లనూరు మండలాలతో సంబంధాలు ఉన్నప్పటికీ జోక్యం చేసుకోవడం లేదని విమర్శించారు. అయినప్పటికీ వర్గ విభేదాలు సృష్టిస్తున్నారని... రాజకీయాలు శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో నియంతల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదన్నారు. దళిత మహిళ ఎంపీపీ అయినా కనీసం గౌరవించడం లేదని తెలిపారు. దంతలపల్లిలో ఫ్యాక్షన్ ప్రారంభమైతే కడప జిల్లా లింగాల, సింహాద్రిపురం మండలాలకు ఫ్యాక్షన్ చేరుతుందని కేతిరెడ్డి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు చేశారు

## మే 1 నుంచి షిర్డి ఆలయం మూసివేత

**ముంబై :**

షిర్డీ సాయి బాబా ఆలయం మే 1 నుంచి మూతపడనుంది! ఆలయాన్ని నిరవధికంగా మూసివేస్తున్నట్టు మేనేజ్‌మెంట్ ప్రకటిం చింది. ఆలయ భద్రతకు సీఐఎస్ఎఫ్ ను మోహరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా.. ఆలయాన్ని మూసివేస్తున్నట్టు స్పష్టం చేసింది. పలు మీడియా కథనాల ప్రకారం.. ఆలయ భద్రత నిర్వాహణకు సరిపడా శక్తి సీఐఎస్ఎఫ్ వద్ద లేదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అందుకే ప్రభుత్వ నిర్ణయాన్ని మేనేజ్ మెంట్ వ్యతిరేకిస్తోంది.మహారాష్ట్ర అహ్మద్?నగర్?లో ఉంది ఈ షిర్డీ ప్రాంతం. సాయి బాబాను దర్శించుకునేందుకు ఏటా లక్షలాది మంది భక్తులు ఇక్కడి వస్తుంటారు. వీదేశీయుల తాకిడి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఫలితంగా షిర్డీ.. ఓ పర్యాటక ప్రాంతంగానూ గుర్తింపు తెచ్చుకుంది. అహ్మద్‌నగర్– మన్మాడ్ హైవేపై ఉండే ఆలయాన్ని షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ నిర్వహిస్తోంది. ఆలయ పరిసరాలు, ఉచిత భోజనం, వసతి గృహాలు, ఇతర సౌకర్యాలతో పాటు ఛారిటీ స్కూల్స్– కాలేజీల నిర్వహణ బాధ్యతలు ఈ ట్రస్ట్ చూస్తూ ఉంటుంది.షిర్డీ




విమానాశ్రయ భద్రతా బాధ్యతలను ప్రభుత్వం 2018లోనే సీఐఎస్?ఎఫ్?కు అప్పగించింది. ఇక ఇప్పుడు.. ఆలయంలో భద్రత నిర్వహణ బాధ్యతలను కూడా అప్పగించింది. ఈ నిర్ణయం పట్ల ఆలయ సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేసింది. షిర్డీ ఆలయంలో భద్రతా పరమైన విషయాలను చూసుకునే విధంగా సీఐఎస్ఎఫ్‌కు ట్రైనింగ్ ఇవ్వలేదని, అనంతరం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతోంది: షిర్డీ సాయి బాబా ఆలయానికి వెళ్లాలని భావిస్తున్న వారు ఈ విషయం పట్ల అప్రమత్తమై ఉండాలి. మే 1 నుంచి ప్రారంభమయ్యే నిరవధిక ఆలయ మూసివేత.. ఎప్పటివరకు కొనసాగుతుందో చెప్పలేము. మరోవైపు ఈలోపు.. ప్రభుత్వం– ఆలయ సిబ్బంది మధ్య చర్చలేవైనా జరిగితే, ఆలయం మూసివేత అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ

**కడప :**

బీసీల పట్ల వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ మాత్రమే అని.. బీసీల నిజ నేస్తం కాంగ్రెస్ ఒక్కటే అని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 1970 లోనే విద్యా, ఉద్యోగాల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని తెలిపారు. 1993లోనే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. అలాగే 2008లో కాంగ్రెస్ పార్టీ బీసీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ పథకాలను ప్రారంభించిందన్నారు. 1994లోనే కాంగ్రెస్



పార్టీ సచివాలయంలో బీసీ డిపార్ట్‌మెంట్‌ను ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ 4 బీసీ కమిషన్లు, బీసీ హాస్టళ్లు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించిందని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ, టీడీపీలు బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని తులసిరెడ్డి హితవుపలికారు.

## బిల్డింగ్ పై నుంచి తోసివేయడంతో వాచ్ మెన్ మృతి

**హైదరాబాద్**
బంజార హిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి కృష్ణానగర్లో దారుణం జరిగింది. చెన్నైనుంచి వచ్చిన యువకులు మద్యం మత్తులో వారుంటున్న లాడ్జి వాచ్ మెన్ లో గొడవకు దిగారు. తరువాత వాచ్ మెన్ యాదగిరి ని బిల్డింగ్ మీద నుంచి తోసివేసారు. తీవ్ర గాయాలతో వాచ్ మెన్ అక్కడికక్కడే మృతి చెందాడు. లాడ్జ్ కు చేరుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## కుత్బుల్లాపూర్ లో ఉద్రిక్తత

**రంగారెడ్డి**
రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ లో శుక్రవారం ఉద్రిక్త నెలకొంది. దాంతో పోలీసులు 144 సెక్షన్ విధించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం లేదని లబ్ధిదారులతో బీజేపీ దీక్ష చేయడానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దాంతో దీక్ష శిబిరం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టారు. దేవేందర్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద వందలాది పోలీసులు మోహరించారు.

## జహీరాబాద్ లో కుండపోత

**సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కుండపోత వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం రావడంతో మామిడి కాయలు రాలిపోయాయి. మొక్కజొన్న చేను, చెరకు పంటలు నేలకొరిగాయి. చేతికొచ్చిన పంట నేల పాలు కావడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొగుడంపల్లిలో 9.6 సెంటిమీటర్ల భారీ వర్షపాతం నమోదు అయింది.

## క్రికెట్ బెట్టింగ్ నిందితులు అరెస్టు

**బాలానగర్**
కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రితి మెన్షన్ అపార్ట్మెంట్ లో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహిస్తున్న నలుగురు నిందితులను మాదాపూర్ ఎస్ ఓ టి, కూకట్ పల్లి పోలీసులు అరెస్టు చేసారు. మరో ముగ్గురు పరారీ లో ఉన్నట్లు బాలానగర్ డీసీపీ శ్రీనివాస్ రావు వెల్లడించారు.
నిందితులనుంచి 3 0లక్షల 6వేల రూపాయల నగదు, ఒక కారు, మూడు ల్యాప్ ట్యాప్ లు,11 ఫోన్లు,3 కమ్యునికేషన్ బోర్డు, అకౌంట్ ట్రాన్సాక్షన్ సంబందించిన 2లక్షల 27 వేలు స్వాధీనం చేసుకున్నారు.

## గర్భిణీ మృతి..బంధువుల అందోళన

**రంగారెడ్డి**
రాజేంద్రనగర్ లో దారుణం జరిగింది. డాక్టర్ నిర్లక్ష్యం తో మూడు నెలల గర్భవతి మృతి చెందింది. తీవ్ర మైన రక్తస్రావం కావడంతో నందిముసైగూడ లోని సాయి రామ్ ఆసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం తో మూడు నెలల గర్భిణీ నందిని మృతి చెందిందని బంధవులు ఆరోపించారు. ఆసుపత్రికి వచ్చినా పట్టించుకొని సిబ్బంది. ట్రీట్మెంట్ చేయకుండా సిబ్బంది కాలయాపన చేసారని అన్నారు. డాక్టర్ల, సిబ్బంది తీరు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన భర్త, కుటుంబ సభ్యులు అందోళనకు దిగారు. ఆసుపత్రి ఎదుట ఆందోళన చేసారు. . నా భార్య మృతికి కారణం అయిన డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భర్త డిమాండ్ చేసాడు.

## బాకీ అడిగినందుకు కత్తితో దాడి

**రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ అత్తాపూర్ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నౌ నంబర్ శిక్ చౌనీలో కత్తులతో దాడులు జరిగాయి. ఉద్ధం సింగ్ అనే వ్యక్తిపై కృపాల్ సింగ్ అనే వ్యక్తి కత్తితో కడుపులో పొడిచి పారిపోయాడు. పోలీసులకు వెంటనే సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఉద్దం సింగ్, కృపాల్ సింగ్ ఇద్దరి మధ్యలో డబ్బుల వ్యవహారం ఉంది. ఉద్దం సింగ్ కి కృపాల్ సింగ్ డబ్బులు ఇవ్వవలసి ఉండడంతో తన దగ్గరికి వెళ్లి అడిగేసరికి ఒక్కసారిగా కత్తితో ఉద్దం సింగ్ కడుపులో పొడిచి కృపాల్ సింగ్ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం

**పత్తికొండ**
పత్తికొండ పట్టణంలో గల బ్రహ్మయ్య కొట్టాల సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం పత్తికొండ మాజీ ఎంపీపీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకురాలు ఎస్ నాగరత్నమ్మ నిర్వహించారు. కార్యక్రమంలో పత్తికొండ సర్పంచ్ కొమ్ము దీపిక ఉప సర్పంచ్ కళావతి గ్రామపంచాయతీ బోర్డు సభ్యులు భాష పాల భాష పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస జీవోలతో సమస్య కొలిక్కి వచ్చేనా

**విజయవాడ :**

ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘ నేతలతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావశంలో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. డీఏలు, గ్రామ గ్రామ సచివాలయ ఉద్యోగుల ప్రొబేషన్ , ఏరియర్స్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ వాటిపై చర్చించారు. అయితే ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తెలుస్తోంది. అన్ని అంశాలను టైం బాండ్ ఉంది..వచ్చే నెల 1 నుంచి జీఓ లు వస్తాయని ఉద్యోగ సంఘ నేతలకు మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. కొత్త కొత్త పీఆర్సీ పై కూడా చర్చ జరిగిందని... . సీఎం తో చర్చించిన తర్వాత కొత్త పీఆర్సీ కమిటీ పై ప్రకటన ఉంటుంది ఉంటుం దని తెలిపారు. మాతో ఉన్న సంఘాలను మాత్రమే సమావేశం జరిగిందని.. కొంతమంది ఉద్యోగ సంఘ నేతలు బయట మాట్లాడితే తాను స్పందించనని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉద్యోగులకు సంబంధించి డీఏ జీఓ త్వరలో వస్తుందని ఉద్యోగ సంఘం నేత వెంకట్రామిరెడ్డి ప్రకటించారు. సీపీఎస్ ఇంప్లిమెంట్ తర్వాత జాయిన్ అయిన వాళ్ళకి ఓపిఎస్ వర్తించేలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వచ్చే కాబినెట్ సమావేశంలో ఈ ఉద్యోగులకు ఓపిఎస్ ఇచ్చేలా నిర్ణయం తీసుకుం టామని ప్రకటించారు. యూనివర్సిటీ ఉద్యోగులు కార్పొరేషన్ ఉద్యోగులకు పదవీవిరమణ వయస్సు 62 ఉండాలని కోరాము.. అన్ని సంఘాలు కలిసి వినతి పత్రం ఇవ్వాలని కాబినెట్ సబ్ కమిటీ కోరిం దన్నారు. ఎంప్లాయ్ హెల్త్ కార్డ్ కు సంబంధించి జూన్ 1 నుంచి ప్రభుత్వం నుంచి ఉద్యోగుల నుంచి కంట్రిబ్యూషన్ కట్ అయ్యేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి అంశా నికి సమస్యకి టైం బాండ్ ఉంది. అన్ని సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు. ఏపీలో ఉద్యోగులకు వైసీపీ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం, జీత భత్యాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించకపోవడం, సీపీఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి హామీలు నెరవేర్చలేదు. దీంతో ఉద్యోగ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే మార్చి 9 నుంచి ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమం చేస్తోంది. ఇప్పటికైనా ఉద్యోగులందరూ నిర్లక్ష్యం వహించకుండా ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమంలో పాలుపంచు కోవాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపు నిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం విజయవాడలో నిర్వహిస్తున్నామని, అందరూ హాజరు కావాలని కోరారు. ఉద్యోగుల మలిదశ ఉద్యమం ఓర్పుతో సాగుతోందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉద్యమం తీవ్రమైతే తాము బాధ్యులం కాదని అన్నారు. డిమాండ్ల పరిష్కారానికి 47 రోజులుగా నిరసనలు తెలుపు తున్నామని బొప్పరాజు వివరిం చారు. రెండుసార్లు మంత్రివర్గ ఉప సంఘంతో భేటీ అయ్యామని, కానీ సమావేశాలతో ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు. ఉద్యమ నేపథ్యంలో, ఈ నెల ఏపీ ఎన్జీవోలు, ట్రేడ్ యూనియన్లతో సమావేశం అవుతున్నట్టు బొప్పరాజు వెల్లడించారు. పీఆర్సీ, డీఏ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, పాత బకా యిలు ఎన్నేళ్లకు ఇస్తారో తెలియడం లేదని బొప్పరాజు వాపోతున్నారు.

# అడ్డగోలుగా కిడ్నీల అమ్మకం

**విశాఖపట్టణం:**

విశాఖ తీరంలో కిడ్నీ రాకెట్ వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవాళ్లను టార్గెట్ చేసిన గ్యాంగ్.. డబ్బు ఆశచూపి అమాయకుల కిడ్నీ తీసుకుని మోసం చేస్తోంది. బాధితుడి ఫిర్యాదుతో ఈ గ్యాంగ్ అరాచకాలు బయటపడ్డాయి. పెందుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుత్రి ఈ దారుణమైన కిడ్నీరాకెట్ దందాకి తెరతీసింది. పేదజనం అవయవాలను కాజేస్తోన్న ఓ ముఠా చేతిలో వినయ్‌కుమార్ అనే యువకుడు బలయ్యాడు. ఇప్పుడు ప్రాణాపాయ స్థితిలో మంచానికి పరిమితమయ్యాడు. అయితే ఒక్కరో ఇద్దరో కాదు ఏకంగా ఏడుగురు బాధితుల నుంచి కేటుగాళ్లు కిడ్నీలు తీసేసుకున్నట్లు తెలిసింది. మధురవాడ వాంబే కాలనీకి చెందిన క్యాబ్ డ్రైవర్ వినయ్‌కుమార్‌తో స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఉద్యోగి కామరాజుతో కొంత కాలంగా పరిచయం ఉంది. వినయ్ తన ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేవని తన బాధను చెప్పుకున్నాడు. ఇదే అదునుగా భావించిన కామరాజు.. కిడ్నీ అమ్మితే రూ.ఎనిమిదిన్నర లక్షలు వస్తాయని వినయ్‌కు చెప్పి నమ్మేలా చేశాడు. ఈ విషయం వినయ్ తల్లిదండ్రులకు తెలియడంతో అతడిన మందలించి.. ఇక్కడ ఉండొద్దని హైదరాబాద్ పంపించారు. తర్వాత కూడా కామరాజు తనకు ఫోన్ చేసి బెదిరించినట్లు బాధితుడు వినయ్ తెలిపారు. కిడ్నీ ఇస్తానని మోసం చేశావని.. తల్లిదండ్రులను రోడ్డుకు ఈడుస్తానని బెదిరించాడని.. కామరాజు ఒత్తిడితో హైదరాబాద్ నుంచి వచ్చినట్లు వినయ్ చెప్పాడు. ఆ వెంటనే తనను రైల్వే న్యూ కాలనీ దగ్గర నుంచి పెందుర్తికి తీసుకువెళ్లాడని వినయ్ వివరించాడు. పెందుర్తి దగ్గర ఉన్న తిరుమల ఆస్పత్రిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి.. కిడ్నీ తీసేసినట్లు చెప్పాడు. తాను ఇంటికి వచ్చాక రూ.ఐదు లక్షలు ఇచ్చారని వీడియో తీయించి.. తన తండ్రికి మాత్రం రూ.2లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. కామరాజు మిగిలిన డబ్బులు తీసుకెళ్లాడని.. రూ.8 లక్షలు ఇస్తామని.. రూ.2 లక్షల 50 వేలు మాత్రమే ఇచ్చినట్లు వినయ్ తెలిపాడు. తాను ఇప్పుడు నడవలేకపోతున్నట్లు బాధితుడు వినయ్ చెప్పాడు. కిడ్నీ ఇస్తే ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడొచ్చని భావించానని.. కానీ నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బాధితుడు వినయ్‌కుమార్ పీఎంపాలెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పీఎం పాలెం పోలీసులు.. ఈ కేసును పెందుర్తి పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.బాధితుడి ఫిర్యాదుతో ఈ పెందుర్తి కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో కొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విచారణ కోసం పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. డీసీపీ విద్యాసాగర్ నాయుడు పెందుర్తిలోని తిరుమల ప్రైవేట్ ఆస్పత్రికి చేరుకున్నారు. తిరుమల ఆస్పత్రి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. ఆశాస్త్రీయంగా కిడ్నీ తొలగించడంతో బాధితుడు వినయ్ కుమార్ మంచం పట్టినట్లు విచారణలో వెల్లడైంది. 8.5 లక్షలకు బ్రోకర్లు కామరాజు, శ్రీను డీల్ కుదుర్చుకున్నారు. పెందుర్తి తిరుమల ఆసుపత్రిలో అపరేషన్ చేయించారు. కిడ్నీ మార్పిడి యూనిట్ లేకుండా సర్జరీ చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అర్థోపెడిక్ సర్జన్ పరమేశ్వరరావు కు కిడ్నీ ఆపరేషన్ చేసే అర్హత కోణంలో విచారణ చేపట్టారు. బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. పేదరికం అడ్డు పెట్టుకుని కేటుగాళ్లు అవయవ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. పెందుర్తి తిరుమల ఆసుపత్రి కేంద్రంగా దందా జరుగుతోందని.. ఆసుపత్రి మూసివేసి తిరుమల ఆసుపత్రి యాజమాన్యం పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మధ్యవర్తులు శ్రీను, కామరాజు, ఎలినా,కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పార్టీ మారేందుకేనా లేఖలు

**హైదరాబాద్ :**

సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కార్యకర్తలకు వరుసగా లేఖలు రాస్తు న్నారు. రెండు రోజుల పాటు వరుసగా రెండు లేఖలురాశారు. గాంధీభవన్ లో ఫ్రెండ్లీ పాలిటిక్స్ కరువైపోయినాయని, పార్టీలో ఫ్రెండ్లీ పాలిటిక్స్ లేవంటూ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఫ్రెండ్లీ పాలిటిక్స్ ఎలా ఉండేనో ఇప్పుడు అలా లేవని పేర్కొన్నారు. నేను ఎవరి పేర్లు తీసుకోదల్చుకోలేదని వెల్లడించారు. ఇది మీడియా కి చెప్పడానికి కారణం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పారీ నాయకులకు ,కార్యకర్తలకు , అభిమానులకు, ఓటర్లకు సమాచారం ఉండాలనే నా ఆవేదన తెలియచేశానని లేఖలో చెప్పుకొచ్చారు. బుధవారం కూడా ఓ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గతంలోలా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ భవన్ లో ప్రశాంతత కరవైందని పేర్కొన్నారు. తన మనసులో ఎన్నో ఆవేదనలు మసులుతున్నాయని, కానీ వాటిని చెబితే ఏమవుతుంది? చెప్పకుంటే ఏమవుతుందో అనే ఆందోళన ఉందన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆ ఇష్టం తోనే ఇంకా పార్టీలో కొనసాగు తున్నాన న్నారు. గతంలో కూడా పలుమార్లు రేవంత్ టార్గెట్ గా జగ్గారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం సర్ది చెప్పడంతో..తాను ఏం మాట్లాడ నని చెప్పారు. కానీ తాజాగా మరోసారి ఆయన బయటకొచ్చి..గాంధీ భవన్ లో ప్రశాంతత లేకుండా పోయిందని విమర్శలుచేశారు. గాంధీ కుటుంబం త్యాగాలు అంటే తనకు ఇష్టమని, ఆ పిచ్చితోనే కాంగ్రెస్ లో కొనసాగు తున్నానని జగ్గారెడ్డి చెప్పు కొచ్చారు. గత కొన్ని రోజులు నుంచి పార్టీలో అనేక మార్పులు వస్తున్నాయని, పార్టీ బలోపేతం కోసం ప్రయతి ్నస్తున్నానని, కానీ కొందరు అడ్డుపడుతు న్నారని, బయటక చెప్తే ఏం అవుతుందో అని లోలోపల బాధపడుతున్నానని జగ్గారెడ్డి అన్నారు. జగ్గారెడ్డిపై ఇప్పటికే కాంగ్రెస్ లో ఉన్న బీఆర్ఎస్ కోవర్టు అనికొంత మంది నేతలు బహిరంగంగానే విమర్శలు చేస్తూంటారు. ఆయన దీనిపై చాలా సార్లు మండిపడ్డారు.తనను కోవర్టు అంటే ఊరుకునేది లేదనేవారు. ఆయన నేరుగా రేవంత్ తో ఢీ కొడుతున్నారు. చాలా సార్లు రేవంత్ కు వ్యతిరేకంగా లేఖలు రాశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎం కేసీఆర్ తో పాటు హరీష్ రావును కూడా కలిశారు. చప్పింది చేశారని ముఖ్యమంత్రిపై పొగడ్తలు కూడా కురిపించారు. అప్పట్నుంచే ఆయన పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లోనూ ఆయన పెద్దగా కనిపించడం లేదు. రేవంత్ తో ప్రతీ సారి రాజీ చేసుకున్నట్లుగా ఉంటారు కానీ మళ్లీ రెబల్ గా మాట్లాడుతూ ఉంటారు. దీంతో ఆయన అటు కాంగ్రెస్ కు ..ఇటు ఇతర పార్టీలకు కాకుండా పోయారన్న వాదన వినిపిస్తోంది. అయితే పార్టీ మారడానికి ముహూర్తం ఖరారు చేసుకునే ఇప్పుడు వరుసగా లేఖలు రాస్తున్నారని ఆయన వర్గీయులు భావిస్తున్నరు

## కర్ణాటకలో కాంగ్రెస్‌కు బిగ్ బూస్ట్

**బెంగళూరు**
కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ బూస్ట్ లభించనుంది. కన్నడ కంఠీరవ దివంగత రాజ్‌కుమార్ కోడలు, శాండల్‌వుడ్ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ సతీమణి గీతా శివరాజ్‌కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. పీసీసీ అధినేత డీకే శివ కుమార్ ఆధ్వర్యంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సొరబ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తన సోదరుడు మధు బంగారప్ప తరఫున గీత శివరాజ్ కుమార్ ప్రచారం చేయనున్నారు. కాగా మరో సోదరుడు కుమార బంగారప్ప ఇదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ప్రస్తుతం ఆయనే ఇక్కడ బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే. కాగా గీతా రాజ్‌కుమార్‌కు రాజకీయాలు కొత్తేమీ కాదు. ఆమె ఎవరో కాదు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బంగారప్ప కూతురే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో జనతాదళ్ (సెక్యులర్) తరఫున పోటీ కూడా చేశారు. తన భార్య గీత కాంగ్రెస్‌లో చేరడాన్ని శివరాజ్‌కుమార్ సమర్థించారు. తన సతీమణితో కలిసి ప్రచారానికి వెళతానని ఆయన ప్రకటించారు. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బూస్ట్ లభించినట్లేనని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .మరోవైపు బీజేపీ అభ్యర్థుల తరుపున ప్రచారం చేస్తోన్న నటుడు సుదీప్ ఈ విషయంపై స్పందించారు. టీవీ 9 కన్నడతో స్పెషల్ ఛిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తోన్నగీతా శివరాజ్‌కుమార్‌కు తన విషెస్ తెలియజేశారు. అలాగే నటి రమ్యకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. మే10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా ఇవాళ ధార్వాడ్, గడగ్, దావణగెరె జిల్లాల్లో ప్రచారం చేయనున్నారు. అలాగే రాహుల్ గాంధీ కల్బుర్గిలో పర్యటించనున్నారు.

## అనందమోహన్ ను అడ్డుకుంటాం

**హైదరాబాద్**
పాలమూరు బిడ్డ, బీహార్ క్యాడర్ ఐఏఎస్ అధికారి క్రిష్ణయ్య ని అతి కిరాతకంగా చంపిన హంతకుడు ఆనంద్ మోహన్ ను నితీశ్ కుమార్ విడుదల చేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించకపోవడం సిగ్గు చేటని బీజేపీ నేత డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణలోని క్రిష్ణయ్య కుటుంబ సభ్యులను కలవడానికి ఆనందమోహన్ వస్తుంటే కేసీఆర్ నోరుమెదపకపోవడం దుర్మార్గం. బీహార్ లో ఆటవిక పాలన చేస్తున్న నితీశ్ కుమార్, తెలంగాణ సీఎం కేసీఆర్ ఆలోచనలు ఒక్కటేనని అర్ధమవుతోంది. నితీశ్ ? కేసీఆర్ హత్యా రాజకీయాలను ప్రజలు అర్ధం చేసుకోవాలి. రాళ్లతో కొట్టించి తెలంగాణ బిడ్డను చంపించిన నరరూప రాక్షసుడు తెలంగాణకు వస్తున్నారంటేనే... ప్రజల రక్తం మరిగిపోతోంది. ఆనంద మోహన్ హైదరాబాద్ లో అడుగుపెట్టడానికి వీల్లేదు. ఒకవేళ కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ వచ్చేందుకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. బీజేపీ శ్రేణులు అడ్డుని తీరుతాయని అన్నారు.

## ఎంపి అవినాష్ రెడ్డి పిటిషన్ పై విచారణ

**హైదరాబాద్**
ఎంపి అవినాష్ రెడ్డి పిటిషన్ పై హై కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. శనివారం నుంచి వేసవి సెలవులు ఉన్నాయి. ఈ రోజు వాదనలు వినిపించినా తీర్పు ఇవ్వడం కుదరదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. వెకేషన్ బెంచ్ కు మార్చుకుంటారా అని పార్టీలను న్యాయమూర్తి అడిగారు. ప్రధాన న్యాయమూర్తి ఎదుట మెన్షన్ చేసి ఆర్జెన్సీ ఉందని చెప్పండి. ఆయన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.
ఈరోజు వాదనలు విన్నా ఆర్డర్ ఈ రోజు ఇవ్వలేను. వేసవి సెలవుల తర్వాతే ఆర్డర్ ఇవ్వగలను. బెయిల్ పిటిషన్ పై తీర్పు అన్నిరోజులు రిజర్వ్ లో పెట్టడం బాగుండదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

## భార్యను నరికిచంపిన భర్త

**తాడేపల్లిగూడెం**
పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం గ్రామంలో అనుమానంతో భార్య గంజి నిర్మల(35) ను కత్తితో విచక్షణా రహితంగా భర్త దావీదు నరికాడు.రెండు చేతులు మణికట్టు మేడపైన నరకడంతో అక్కడిక్కడే నిర్మల మృతి చెందింది.తెల్లవారు ఝాముున 3.30 గంటలకు ఘటన జరిగింది.గత కొంత కాలంగా భార్య భర్తల మధ్య మనస్పర్థలు కారణంగా నిర్మల పెంటపాడు కూనాగర పేట తన అమ్మగారి ఇంటి వద్దే నిర్మల ఉంటుంది.గత మూడు రోజుల క్రితం నేను నిన్ను బాగానే చూసుకుంటానని నమ్మబలికి ఇంటికి తీసుకువచ్చి ఈ ఘాతుకానికి దావీదు పాల్పడ్డాడు.వీరికి ముగ్గురు పిల్లలు కాగా భార్య దుబాయ్ నుంచి రావడం లేదని పిల్లల్ని చిత్రహింసలు పెట్టి వాటిని వీడియో తీసి దుబాయ్ లో ఉన్న తన భార్యకు దావీదు పంపాడు.అప్పట్లో ఆ వీడియో సామాజిక మాధ్యమాలు ద్వారా బయటకు రావడంతో పిల్లల్ని చిత్రహింసల వలన దావీదు పై పెంటపాడు పోలీసులు నమోదు చేశారు.ఆ తరువాత భయంతో ఇండియాకు వచ్చి ఇప్పుడు భర్త చేతిలో హతమైన నిర్మల హతమైంది

## రేవంత్ కు ఘన స్వాగతం

**యాదాద్రి భువనగిరి**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి చౌటుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు.

# జనధన్ యోజనలో కొండంత నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ :**

నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించిన మొదటి పెద్ద పథకంగా 'ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన'కు పేరుంది. దేశంలోని బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న ప్రజలకు ఆ సౌకర్యాలను దగ్గర చేయడం దీని లక్ష్యం. క్షేత్ర స్థాయిలో 'పీఎం జన్ ధన్ యోజన' వాస్తవ పరిస్థితి ఏంటి అన్నది సమాచార హక్కు చట్టం ద్వారా వెల్లడైంది.పీఎం జన్ ధన్ యోజన ఖాతాదార్లకు అందించే బీమా సమాచారం గురించి చెప్పాలని, సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వానికి అర్జీ అందింది. స.హ.చట్టం కార్యకర్త చంద్రశేఖర్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో, ఈ పథకం కింద అందిన బీమా క్లెయిమ్‌ల్లో సగం మాత్రమే పరిష్కరించగలిగామని వెల్లడించింది.ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం... గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కింద 647 బీమా క్లెయిమ్‌లు కేంద్రానికి అందాయి. వాటిలో 329 క్లెయిమ్‌లను మాత్రమే పరిష్కరించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 341 క్లెయిమ్‌లు వచ్చాయి. వాటిలో 182 క్లెయిమ్స్ సెటిల్ చేయగా, 48 దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన 111 క్లెయిమ్‌లు ఇప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నాయో ప్రభుత్వానికి కూడా తెలియదు. సెటిల్ చేసిన క్లెయిమ్‌ల కోసం రూ. 2.27 కోట్లు చెల్లించారు .అదేవిధంగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 306 క్లెయిమ్‌లలో 147 క్లెయిమ్‌లను పరిష్కరించారు. 10 క్లెయిమ్‌లు తిరస్కరించారు. మిగిలిన 149 దరఖాస్తుల ప్రస్తుత పరిస్థితి ఏంటో గవర్నమెంట్ వారికి సైతం తెలియదు. గత ఆర్థిక సంవత్సరంలో సెటిల్ అయిన కేసుల కోసం రూ. 1.88 కోట్లు చెల్లించారు.2014 ఆగస్టులో, తన మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో జన్ ధన్ యోజన గురించి ప్రధాని నరేంద్ర మోదీ హింట్ ఇచ్చారు. ఆ తర్వాత, 28 ఆగస్టు 2014న ఈ పథకం ప్రారంభమైంది. పథకం కింద, ఖాతాదార్లకు ప్రమాద బీమా రక్షణ లభిస్తుంది. గతంలో ఈ కవరేజీ రూ. 1 లక్షగా ఉండగా, ఇప్పుడు రూ. 2 లక్షలకు పెంచారు.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ఖాతాదార్లు బ్యాంక్ ఖాతాతో పాటు రూపే డెబిట్ కార్డ్‌ను పొందుతారు. ప్రమాద బీమా పరంగా ఇది చాలా ముఖ్యమైనది. ప్రమాదం జరిగిన రోజుకు ముందు 90 రోజుల లోపు, ఆ ఖాతాదారు తన రూపే కార్డును ఉపయోగించి ఏదైనా లావాదేవీ జరిపినట్లయితే, అతను మాత్రమే క్లెయిమ్ చేసుకోవడానికి అర్హుడు అన్న షరతు ఉంది. చాలా సందర్భాలలో క్లెయిమ్ తిరస్కరణకు ఈ షరతే కారణం.2023 మార్చి నెల వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, దేశంలో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన బ్యాంకు ఖాతాల సంఖ్య 48.65 కోట్లు. ప్రస్తుతం ఈ బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ. 1,98,844.34 కోట్లు జమ అయ్యాయి. దాదాపు 4.03 కోట్ల ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన బ్యాంకు ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా లేదు.

# ప్రతి ఒక్కరి చిట్టా ఉంది

## సీరియస్ వార్నింగ్ ఇచ్చిన కేసీఆర్

**హైదరాబాద్ :**

ముందుగా పార్టీ సెక్రటరీ జనరల్ ఎంపీ కే. కేశవరావు ప్రసంగంతో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జెడ్పీ, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొత్తం 279 మంది ప్రతినిధులు హాజరయ్యారు. డ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని అన్నారు. అక్టోబర్‌లోనే ఎన్నికలు ఉంటాయన్నారు. ఎన్నికలకు మరో 4 నెలల టైమే ఉందని అనడంతో సంచలనంగా మారింది. ఇందు కోసం నేతలు ఇంట్లో కాదు.. ప్రజల్లో ఉండాలన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరికి సీఎం కేసీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. వ్యక్తిగత ప్రతిష్టకు పోకుండా పార్టీ కోసం కలిసి పని చేయాలని అన్నారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని.. లీడర్లు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దని అన్నారు. అందరూ ఎన్నికలే టార్గెట్‌గా పనిచేయాలని.. ఎలాంటి సమస్య ఉన్న హైకమాండ్ దృష్టికి తేవాలని సూచించారు.టికెట్ల పంచాయితీ పై నేతలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.



నియోజకవర్గాల్లో టికెట్ల పంచాయితీ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. నేతలందరూ కలిసి పనిచేసుకోండి ? టికెట్లు ఎవరికి ఇవ్వాలో నాకు తెలుసన్నారు. టికెట్ల పంచాయితీ మొదలైతే ప్రజల్లో వేరే మెసేజ్ వెళ్తదని హెచ్చరించారు. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ప్రజల్లోనే ఉండాలి? ప్రజలతోనే ఉండాలని సూచించారు.టీఆర్ఎస్ పార్టీగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నిజం చేసిన క్రమాన్ని వివరించారు. భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్ధేశం చేశారు. రాజకీయ పంథాలో తక్కువ నష్టాలతోని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. పార్లమెంటరీ పంథాలో ఏదైనా సాధించవచ్చని స్వరాష్ట్ర సాధనతో దేశానికి తెలియజేయగలిగామన్నారు. అదే పంథాలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు ముందుకు సాగుతున్నామని అన్నారు. అకాలవర్షాలు రాకముందే పంట కోతలు పూర్తయ్యేలా వ్యవసాయశాఖ రైతులను చైతన్యం చేయాలని చెప్పారు. మక్కలు, జొన్నలు అన్ని పంటలు కూడా గతంలో మాదిరి కొంటామన్న ఆయన... మార్క్ ఫెడ్ కు ఈ మేరకు ఆదేశాలిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని నిలబెట్టి, రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. "పల్లె నిద్ర వంటి కార్యక్రమాలతో జనంతో మమేకం కావాలి. క్యాడర్ లో అసంతృప్తిని తగ్గించే చర్యలు చేపట్టండి.షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్తాం. బాగా పనిచేసిన వారికే టికెట్లు ఇస్తాం. సిట్టింగ్ ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పనిచేయాలి. మీరు జాగ్రత్తగా ఉండకపోతే మీకే నష్టం. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం, ప్రజలతో కమ్యూనికేషన్స్ పెంచుకోవడం, నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణను చేపట్టాలి. మన ప్రభుత్వం అధికారంలోకి రావడమనేది పెద్ద టాస్క్ కాదు. మునపటి కన్నా ఎక్కువ సీట్లు రావాలి అనేది ప్రాధాన్యతాంశం. ఎలక్షన్ షుడ్ బి నాట్ బై చాన్స్... బట్ బై చాయిస్. దూపయినప్పుడు బావి తవ్వుతాం అనే రాజకీయం నేడు కాలానికి సరిపోదు. బీఆర్ఎస్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడానికి టివి యాడ్స్, ఫిల్మ్ ప్రొడక్షన్ కూడా మన పార్టీ నుండి భవిష్యత్తులో చేపట్టవచ్చు.అవసరమైతే పార్టీ ఆధ్వర్యంలో టివి ఛానల్ ను కూడా నడపవచ్చు" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

# సిరిసిల్ల ప్రసాద్ కు మోడీ అభినందనలు

**కరీంనగర్ :**

సిరిసిల్ల పట్టణానికి చెందిన వెల్ది హరిప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. చేనేత మగ్గంపై పలు ఆవిష్కరణలు చేయడంతో పాటు జి20 లోగోని నేసినందుకు ప్రధాని మోదీ నుంచి అభినందనలు పొందారు హరిప్రసాద్. ఇప్పుడు తాజాగా రాష్ట్ర గవర్నర్ తమిళి సై నుంచి రాజభవన్ రావాలని మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ప్రత్యేక స్క్రీనింగ్ నుండి వీక్షించాలని కబురందింది. ఈమేరకు రాజ్ భవన్ నుండి లెటర్ పంపారు. దీంతో తన ప్రతిభ గుర్తించిన ప్రధానమంత్రి మోడీ, గవర్నర్ తమిళ్ సై, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు హరి ప్రసాద్.గతంలో చేనేత మగ్గం పై అనేక ప్రయోగాలు చేశాడు హరిప్రాసాద్. బుల్లి మరమగ్గాలు, అగ్గిపెట్టలో ఇమిడే వెండి చీర, దబ్బనం సూదిలో దూరే చీరలు, కెసిఆర్, కేటీఆర్, ముఖచిత్రాలు, ఆజాద్ కి అమృతం మహోత్సవం సందర్భంగా జాతీయ గీతం, భారతదేశ ముఖచిత్రం ఒకే వస్త్రం పై వచ్చే విధంగా నేశారు. అలాగే మహాత్మా గాంధీజీ 150వ పుట్టినరోజుకు గాంధీజీ నూలు వాడుతున్న విధానం, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఫోటో తో నేసిన వస్త్రం, రాజన్న సిరిపట్టు నామ కరణం చేశారు.పట్టు పితాంబరం చీరను నేసి భద్రాచలం శ్రీ సీతారామల వారి కల్యాణం కూడా పట్టుచీరను దేవాదాయ ధర్మాదాయ శాఖ అందించాను. వీటిని దేశ, విదేశాలకు పంపిస్తూ అక్కడి నుండి కూడా ఆర్డర్లు స్వీకరిస్తూ పలు రకాల పట్టు చీరలను నేస్తున్నారు. జి20 సదస్సు జరిగినప్పుడు జి20 లోగోను చేనేత మగ్గం పై నేసి ప్రధానికి పంపించడం ద్వారా ప్రధాని మోదీ ద్వారా అభినందనలు పొందారు హరిప్రసాద్.

# సోమేష్ కుమార్ పొలిటికల్ ఎంట్రీ

**హైదరాబాద్ :**

తెలంగాణ మాజీ సీఎస్ సోమేష్ కుమార్ పొలిటికల్ ఎంట్రీకి లైన్ క్లియర్ అయినట్టు కనిపిస్తోంది. ఆయన పెట్టుకున్న వీఆర్ఎస్‌కు డీవోపీటీ ఓకే చెప్పింది. ఎప్పటి నుంచో కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న సోమేష్ కుమార్ ఇప్పుడు ఎలాంటి బాధ్యతలు తీసుకుంటారనే ఆసక్తి మాత్రమే ఉంది. ఈ మధ్య ఔరంగాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో తళుక్కున మెరిశారు మాజీ సీఎస్ సోమేష్ కుమార్. అప్పుడే తాను రాజకీయల్లోకి వస్తున్నాను బీఆర్ఎస్‌లో చేరబోతున్నాననే సంకేతాలు ఇచ్చారు. వస్తే ఆయనకు కేసీఆర్ ఎలాంటి బాధ్యతలు ఇస్తారు అనేది కీలకంగా మారింది. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఉన్నత స్థానంలో పని చేసిన వ్యక్తి కాబట్టి ఆ దేశగానే ఆయనకు బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు సివిల్ సర్వెంట్‌గా ఆయన పదవీ కాలంలో 2023 డిసెంబర్ వరకు ఉంది. కానీ సర్వీస్ పూర్తి కాక ముందే వీఆర్ఎస్ తీసుకుంటున్నారు. వీఆర్ఎస్ తీసుకున్న తర్వాత ఆయన బీఆర్ఎస్‌కు సలహాదురుగానో లేదా ప్రభుత్వ సలహదారు గానో ఉంటారని మరో వాదన ఉంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ సిఫార్సుల మేరకు సోమేష్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిం చారు. కానీ ఆయన క్యాట్‌ను ఆశ్రయించి తెలంగాణలో పని చేయడానికి అనుమతి తీసుకున్నారు. దీనిపైనే తెలంగాణ హైకోర్టులో కేసు నడిచింది. చాలా కాలం విచారణ తర్వాత ఆయన్ని ఏపీకి వెళ్లాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పుతో ఈ ఏడాది జనవరి నుంచి ఏపీ కేడర్‌కు వెళ్లిపోయారు. అప్పుడే వీఆర్ఎస్ తీసుకుంటారని వార్తలు వచ్చాయి. అయినా ఏపీ వెళ్లి ఛార్జ్ తీసుకున్నారు. జనవరి 12న సీఎం జగన్‌ను కలిసి పోస్టింగ్ తీసుకున్నారు. అయితే రోజులు గడినప్పటికీ ఆ స్థాయికి తగ్గ పోస్టింగ్ ఇవ్వలేదు. ఇంతలో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని తాజాగా ఆమోదం లభించింది.

# తెలంగాణా లో అన్ని స్థానాల్లో శివసేన పోటీ

**హైదరాబాద్ :**

ఆల్ ఇండియా శివసేన్ అధ్యక్షులు ఉదవ్ థాకర్ ను శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణలో శివసేన పార్టీ అభివృద్ధి ,రానున్న ఎన్నికల్లో పోటి చేయడం,పార్టీ విస్తరణ మొదలగు అంశాలపై చర్చించారు.రానున్న ఎన్నికల్లో పార్టీ పోటికి సంపూర్ణ మద్దతు మద్దతుప్రకటించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ లో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో శివసేన అని స్థానాలకు పోటీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు తొలి ప్రాధాన్యతగా చేయిస్తా మన్నారు. బిజెపి చేసిన మోసానికి వాళ్ళు చేసిన పాపానికి బిజెపికి తగిన బుద్ధి చెప్తామన్నారు. అన్నం పెట్టిన దానికి వెన్నుపోటు పెట్టే రకం బిజెపి రాబోయే రోజులలో తెలంగాణలో శివసేన యువసేన మరియు కాంగారు సేన గట్టిగా పోటీ చేసి బిజెపికి బుద్ధి చెప్తాం హిందూ సామ్రాట్ శ్రీ బాల్ థాక్రే వెన్నుపోటు పొడిచిన బీజేపీకి బుద్ధి చేపుతామన్నారు.

# రచ్చబండ నిర్వహించిన సీఎల్పీ నేత భట్టి

**రాష్ట్ర సంపదను పందికొక్కులా మెక్కుతున్నారు**

**తెలంగాణ తెచ్చుకుంది.. ప్రజల కోసం మాత్రమే తెచ్చుకున్న తెలంగాణలోని సంపదను కేసీఆర్ కుటుంబం దోచుకుంటోంది**

**గోదావరి జలాలు భూములకు మళ్లిస్తాం**

**జనగామ**



పీపుల్స మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు మాటూరి కిరణ్, తీగల గిరి మాట్లాడుతూ.. బెల్టుషాపులు, చీప్ లిక్కర్ తెచ్చి మా పొట్ట కొడ్తుంది ఈ ప్రభుత్వం. మా బతుకులు అగమవుతున్నాయి. తినేందుకు తిండి కూడా సంపాదించలేకపోతున్నాం. గీతం కార్మికులు మొత్తంగా చెట్లు ఎక్కడం బంద్ చేసే రోజులు వచ్చాయి. మేము చాలా కష్టాల్లో ఉన్నాము. మాకు ఇన్సూరెన్స్ కూడా కావాలని చెప్పారు.

మట్టా అంజవ్వమాట్లాడుతూ.. మా ఊరికి ఏమీ రావడం లేదు. ఎవరు వచ్చినా ఏమీ చేయడం లేదు. కూలీ చేసుకుని బతుకుతున్నాం. మేము బతికినా ఒక్కటే చచ్చినా ఒక్కటే. ఫింఛన్లు కూడా ఇవ్వడం లేదు. కనీసం వంద రోజులు పని ఇయ్యడం లేదు.. చేసిన పనికి బ్యాంకులో డబ్బులు వెయ్యడం లేదు. మేమెట్లా బతకాలని ఆవేదనగా చెప్పింది.

అనంతరం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తున్న మాకు ఈ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ ప్రేమాభిమానాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాము. నేను ఆదిలాబాద్ అడవుల్లో ఆదివాసీలను, గిరిజనులను, బొగ్గుబాయిల్లో పనిచేస్తున్న కార్మికులను, కాకాతీయ విద్యార్థులను, వరంగల్-హన్మకొండ ప్రజలతో మాట్లాడుతూ ఇక్కడకు వచ్చాను. సాధ్యమైనంత వరకూ ప్రతిగ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్నాను. దశాబ్దాల పోరాటాల తరువాత తెచ్చుకున్న తెలంగాణలో అందరికీ అన్నీ వస్తాయనుకున్నాం. కానీఎవ్వరికీ ఏమీ రావడం లేదని ప్రజలు ఆవేదనగా చెబుతున్నారు.

తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు రావడం లేదు. నిధులు ప్రభుత్వ పెద్దలే దోచేస్తున్నారు. ఆత్మగౌరవం లేకుండా పోయింది. భూమిని పంచడం లేదు. నిరుపేదల జీవితాల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. మిగులు బడ్జెట్ తో తెచ్చుకున్న రాష్ట్రం అప్పులపాలైంది.

తెచ్చుకున్న తెలంగాణలోని రెండు నదుల్లో నీళు న్నాయి. సంపద ఉంది. అయినా మనకెందుకు ఏమీ రావడంలో ఒక్కసారి ప్రజలంతా ఆలోచన చేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రావాళ్లు మనకు ఏమీరాకుండా అడ్డుకుంటున్నారని.. తెలంగాణ తెచ్చుకున్నాం. మన రాష్ట్రంలో మన పాలకులే మన ప్రజలకు ఏమీ రాకుండా ఇప్పుడు అడ్డుకుంటున్నారు. సంపద పంచబండడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదు. ప్రజల కోసం తెలంగాణ తెచ్చుకున్నాం కానీ.. పాలకుల కోసం. మనందరి జీవితాల్లో మార్పు కోసం విద్యార్థులు అగ్నికి ఆహుతయ్యారు. బలిదానాలు చేశారు. మనకు కావాల్సింది ప్రజాప్రభుత్వం కానీ.. కుటుంబ దొరల ప్రభుత్వం కాదు. రాష్ట్రసంపదను ప్రభుత్వ పెద్దలు పందికొక్కుల్లా మెక్కుతున్నారు. మన సంపద మనకు పంచే ఇందిరమ్మ రాజ్యం కావాలి. ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించే ప్రజా ప్రభుత్వం రావాలి. చెప్పిన ప్రతి మాటను తూచా తప్పకుండా పాటించే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చెబుతున్నాం.. వచ్చే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టుకునేంకు రూ. 5 లక్షలు ఇస్తాం.కొత్త రేషన్ కార్డులు, బియ్యంతో పాటు 9 సరుకులు సంచిలో పెట్టి ఇస్తాం. వృద్ధులకు, వికలాంగులకు ఫించన్ ఇవ్వండతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు పరిధిన రూ. 5 లక్షలరు పెంచుతాం. చదువుకునే పిల్లలకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్,వంట గ్యాస్ ను రూ. 500 కే ఇవ్వడం జరుగుతుంది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయడంతో పాటు, రైతు కూలీలకు, భూమిలేని నిరుపేదలకు, వందరోపుల పనికి వెళ్లేవారికి ప్రతి ఏడాది కైలీ బంధు పేరుతో రూ.12 వేలు ఇస్తాం. మహిళా సాధికారత కోసం డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు పెద్ద ఎత్తున ఇస్తాం. ఐకేపీ మహిళకు వడ్డీ లేని రుణాలు పెద్ద ఎత్తున ఇస్తాం. గతంలో మాదిరిగానే ధాన్యాన్ని కల్లాల్లోనే కటావేసి ఐకేపీ కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు జరిపిస్తాం. జాబ్ కేలండర్ ఇవ్వడంతో పాటు.. ప్రశ్నాపత్రాలు లీకేజీ కాకుండా పరీక్షలు నిర్వహిస్తాము. నిరుద్యోగులు నిరుద్యోగ భ్రుతి ఇవ్వడం జరుగుతుంది. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత నిర్భంధ ఇంగ్లీషు విద్యను అందిస్తాం. గోదావరి జలాలను పంటపొలాలకు మళ్లిస్తాం. రైతన్నల కాళ్లు కడుగుతాం. సామాజిక అభివృద్ధి సాధించి ఆత్మగౌరవంతో జీవించేలా తెలంగాణను నిర్మిస్తామని అయన అన్నారు.

# మే 24 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఈ మేరకు షెడ్యూలును ఇంటర్‌బోర్డు ఏప్రిల్ 27న విడుదల చేసింది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో తప్పిన వారితోపాటు ఇంప్రూమెంట్ కోసం రాసే వారు కూడా ఈ పరీక్షలు రాయవచ్చు. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, అదేరోజు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు.

మే 24న ఉదయం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1, మధ్యాహ్నం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలు జరుతాయి.

మే 25న ఉదయం ఇంగ్లిష్ పేపర్- 1, మధ్యాహ్నం ఇంగ్లిష్ పేపర్-2 పరీక్షలు జరుగుతాయి.

మే 26న ఉదయం మ్యాథమెటిక్స్-1ఎ, బోటనీ పేపర్-1, సివిక్స్-పేపర్-1 పరీక్షలు జరుగుతాయి. మధ్యాహ్నం మ్యాథ్స్-2ఎ, బోటనీ పేపర్-2, సివిక్స్ పేపర్-2 జరుగుతాయి.

మే 27న మ్యాథ్స్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1 పరీక్షలు జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం మ్యాథ్స్-2బి, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2 పరీక్షలు జరుగుతాయి.

మే 29న ఫిజిక్స్ పేపర్-1, ఎకనమిక్స్ పేపర్-1 పరీలు జరుగుతాయి. అదేరోజు మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్-2, ఎకనమిక్స్ పేపర్-2 పరీక్షలు జరుగుతాయి.

మే 30న కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1, సోషియాలజీ పేపర్-1, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్-1 పరీక్షలు జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2, సోసియాలజీ పేపర్-2, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్-2 పరీక్షలు నిర్వహిస్తారు.

మే 31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్-1 జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, లాజిక్ పేపర్-2, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్-2 పరీక్షలు జరుగుతాయి. జూన్ 1న ఉదయం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జాగ్రఫీ పేపర్-1 పరీక్షలు జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2, జాగ్రఫీ పేపర్-2 పరీక్షలు జరుగుతాయి.

కాగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజుల వివరాలను కూడా ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. జనరల్ కోర్సులకు పరీక్ష ఫీజు రూ.510 రూపాయలుగా నిర్ణయించారు. అదే ఒకేషనల్ కోర్సులకు రూ.720గా నిర్ణయించారు. ఇంప్రూమెంట్ పరీక్ష రాసే అభ్యర్థులు, అర్ట్స్ విద్యార్థులకు పరీక్ష ఫీజును రూ.1,230గా, సెన్స్ విధ్యార్థులకు రూ.1430గా నిర్ణయించారు.

# సిటీలో మిడిల్ క్లాస్ కు దూరమేనా

**హైదరాబాద్ :**

విశ్వ నగరంగా రూపుదిద్దుకుంటున్న భాగ్య నగరం.. అన్ని రంగాల్లో.. అన్ని వైపులా.. శరవేగంగా అభివృద్ధి చెందుతుండటంతో భూముల రేట్లు భారీగా పలుకుతున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు హైదరాబాద్‌లో గజం స్థలం కూడా కొనలేని పరిస్థితి నెలకొందనే టాక్ వినిపిస్తోంది.మళ్లీ వచ్చిన బిర్లా. నష్టాల నుంచి వీఐ గట్టెక్కెనా?ఎందుకంటే.. జూబ్లీహిల్స్ లాంటి ఏరియాలో యావరేజ్‌గా గజం స్థలం రేటు ఏకంగా 2 లక్షల 74 వేల 950 రూపాయలు చెబుతున్నారు. ఇది.. ప్రభుత్వం నిర్ణయించిన రేటు అనే విషయం మర్చిపోవద్దు. అంటే.. మార్కెట్ వ్యాల్యూ ఇంకెంతఉంటుందో ఊహించుకోవచ్చు. హైదరాబాద్‌లో ప్రస్తుతానికి ఇదే హయ్యెస్ట్ రేట్ కావటం విశేషం. దీని ప్రకారం చూసుకుంటే హైదరాబాద్ శివారు సదాశివపేట ప్రాంతంలో యావరేజ్‌గా గజం స్థలం ధర 14 వేల 850 రూపాయలుగా నమోదైంది. సిటీలోని 16 ప్రముఖ ప్రాంతాలతో పోల్చితే.. సదాశివపేటలోనే అతి తక్కువ రేటు.. అది కూడా దాదాపు 15 వేల రూపాయలు కావటం గమనించాల్సిన అంశం.జూబ్లీహిల్స్, సదాశివపేట కాకుండా మిగతా 14 ప్రాంతాల్లో యావరేజ్‌గా గజం ధర ఎలా ఉందో చూద్దాం. కోహెడలో 14 వేల 850. సంగారెడ్డిలో 15 వేల 750. కీసర మరియు అల్వాల్‌లో 19 వేల 350 చొప్పున పలుకుతోంది. తుర్కయంజాల్ మరియు బోడుప్పల్‌లో యావరేజ్‌గా గజం స్థలం ధర 32 వేల 850 రూపాయల చొప్పున చెబుతున్నారు.గాజుల రామారంలో 57 వేల 600, బండ్లగూడ జాగీర్‌లో 63 వేల రూపాయలు చెల్లించాలి. గండి మైసమ్మ మరియు నార్సింగిలో 73 వేల 350 రూపాయల చొప్పున డిమాండ్ నెలకొంది. కొండాపూర్‌లో 94 వేల 950 రూపాయలు పెడితే తప్ప గజం స్థలం రావట్లేదు.లింగంపల్లి, బడంగ్‌పేట్ ఏరియాల్లో యావరేజ్‌గా గజం స్థలం కావాలంటే.. 95 వేల 850 రూపాయల చొప్పున సమర్పించుకోవాలి. నల్లగండ్ల అనే ఏరియాలో 99 వేల 900 రూపాయలు ఇవ్వాలి. అంటే.. లక్ష రూపాయలకు 100 రూపాయలు మాత్రమే తక్కువన్న మాట.ఒక్క గజం స్థలం రేటే ఇంత ఉందంటే.. చిన్న ఇల్లయినా కట్టడానికి ఎంత ప్లేస్ కావాలో, దానికి ఎన్ని డబ్బులవుతాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మిడిల్ క్లాస్ పీపుల్.. హైదరాబాద్‌కి నలభై యాభై కిలోమీటర్ల దూరం వెళ్లి కొనుక్కుంటున్నారని రియల్ ఎస్టేట్ కంపెనీలు చెబుతున్నాయి.

# మరోసారి డెడ్ లైన్ పెట్టిన కోటంరెడ్డి

**నెల్లూరు**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకోడానికి సిద్ధమయ్యారు. రూరల్ నియోజకవర్గ సమస్యలపై పదే పదే గళమెత్తుతున్నారు. ఆయనకు భయపడి పనులు పూర్తి చేస్తున్నారని చెప్పలేం కానీ, రూరల్ సమస్యల పట్ల తమకు చిత్తశుద్ధి ఉంది అని నిరూపించుకోడానికి, ఇన్ చార్జ్ గా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పరువు కాపాడటానికి రూరల్ సమస్యలపై ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. ఇటీవల బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులకు నిధులు ఇలాగే మంజూరయ్యాయి. షాదీమంజిల్ పనులు కూడా ఓ కొలిక్కి వచ్చాయి. ఈ దశలో ప్రభుత్వానికి మరో డెడ్ లైన్ పెట్టారు కోటంరెడ్డి. మే 15వ తేదీ లోపల ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు – గణేష్ ఘాట్ అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోతే అందరిని కలుపుకొని నుడా ఆఫీసును పెద్దఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిడీ (నుడా) కార్యాలయానికి వెళ్లిన కోటంరెడ్డి.. నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డిని కలిశారు. సమస్యల చిట్టా ఆయనకు వినిపించారు. నుడా పరిధిలోకి వచ్చే వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు – గణేష్ ఘాట్ పనులు పూర్తి చెయ్యగలిగితే, ఆ ప్రాంతం నెల్లూరు నగరానికే తలమానికంగా మారుతుందని, జిల్లాలోనే మంచి పర్యాటక కేంద్రం, ఆధ్యాత్మిక క్షేత్రంగా తయారవుతుందని అన్నారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో వెంకయ్య నాయుడు, అప్పటి సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రిగా ఉన్న నారాణ, అప్పటి నగర మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మెన్ గా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు – గణేష్ ఘాట్ అభివృద్ధికి తోడ్పాటును అందించారని గుర్తు చేశారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. వైసీపీ హయాంలో పనులు ముందుకు సాగలేదని, కనీసం అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లలేకపోయామని చెప్పారు. తాను వైసీపీలో ఉన్నప్పటినుంచి ఈ సమస్యపై గళమెత్తుతున్నానని, ఇప్పుడు తాను పార్టీలో లేనని, మరింత ఉధృతంగా తన గొంతు వినిపిస్తానని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడిగా అనేక ప్రయత్నాలు చేశానని, అనేక సార్లు సీఎం జగన్ ని కలసి అభివృద్ధి కార్యక్రమాల గురించి అభ్యర్థించానని చెప్పారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. 17.50 కోట్ల రూపాయలతో ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు – గణేష్ ఘాట్ అభివృద్ధి చేయడానికి 6 నెలల ముందు టెండర్లు పిలిచామని, అప్పట్లో టెండర్లు పూర్తయిన ఇంకా పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో ముగ్గురు శాసన సభ్యుల్ని వైసీపీ సస్పెండ్ చేసింది. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి కూడా అజ్ఞాతంలోనే ఉన్నారు. రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా అనారోగ్యం కారణంగా కార్యకర్తలతో కలవడంలేదు. ఆయనకంటూ సొంత వర్గం కూడా ఎవరూ లేకపోవడంతో స్తబ్దుగా ఉన్నారు. ఇక కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాత్రం తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కుతున్నారు. ఎమ్మెల్యే సోదరుడు గిరిధర్ రెడ్డి ముందుగా టీడీపీలోకి వెళ్లి, అన్నకోసం ప్లాట్ ఫామ్ రెడీ చేస్తున్నారు. ప్రస్తుతానికి రెబల్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్న శ్రీధర్ రెడ్డి.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించే ఆలోచనలో ముందుకు కదులుతున్నారు.

# పెండింగ్ బిల్లుల కథ ముగిసినట్టేనా

**హైదరాబాద్ :**

తెలంగాణ గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న బిల్లుల కథ ముగిసింది. పదింటిలో కేవలం మూడు బిల్లుల్ని మాత్రమే ఆమోదించిన గవర్నర్ తమిళ్ సై ?. తన దగ్గర ఉన్న మిగతా వాటిని డిస్పోజ్ చేశారట. అంటే? ఇక రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఆమోదం పొందాల్సిన బిల్లులేవీ? రాజ్ భవన్‌లో పెండింగ్‌లో లేనట్టేనన్న మాట. దీంతో ప్రభుత్వం కోర్ట్ కెళ్ళినా పరిస్థితి ఆపరేషన్ సక్సెస్? పేషంట్ డెడ్ అన్నట్టుగా తయారైందని అంటున్నాయట రాజకీయవర్గాలు. తెలంగాణలో ప్రస్తుతం పరిస్థితి రాజ్ భవన్ వర్సెస్ ప్రగతి భవన్ అన్నట్టుగా ఉంది. పలు అంశాలపై రెండు పక్షాల మధ్య ఒకలాంటి యుద్ధమే నడుస్తోందట. శాసన సభ ఆమోదించిన బిల్లుల విషయం లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.గత సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్లో ఏడు రాజ్ భవన్‌లో పెండింగ్‌లో ఉండగా.. ఇటీవలి బడ్జెట్ సమావేశాలకు సంబంధించి మరో మూడు గవర్నర్ టేబుల్ మీదున్నాయి. దీంతో గవర్నర్ బిల్లుల్ని ఆమోదించడం లేదంటూ హై కోర్టుకు వెళ్ళింది రాష్ట్ర సర్కారు? ఆ తర్వాత సుప్రీం కోర్టు తలుపు కూడా తట్టింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా రాజ్ భవన్‌లోని పెండింగ్ బిల్లులకు చలనం వచ్చింది?మొత్తం పదింటిలో మొదట మూడు బిల్లులకు ఆమోద ముద్ర వేశారు గవర్నర్. మరో మూడింటిని పెండింగ్‌లో పెట్టారు? రెండు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. ఒక బిల్లును క్లారిఫికేషన్ కోసం తిప్పి పంపేశారు. ఇంకోటి అసలు తన దగ్గరకే రాలేదని చెప్పారు. ఈ పరిస్థితుల్లో తాజాగా తన దగ్గర ఉన్న మూడు పెండింగ్ బిల్లుల పై నిర్ణయం తీసుకున్నారు గవర్నర్ తమిళిసై. ఇందులో రెండింటిని మరింత వివరణ కావాలంటూ ప్రభుత్వానికి తిప్పి పంపించారు?. ఇంకో బిల్లును తిరస్కరించారు. .మొత్తానికి గవర్నర్ తన దగ్గర ఉన్న అన్నిటినీ డిస్పోజ్ చేశారు? అయితే ఇందులో ప్రభుత్వానికి ఒనగూరిన ప్రయోజనం పెద్దగా లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రాముఖ్యత లేని వాటిని ఆమోదించి.. కీలక బిల్లుల్ని రాష్ట్రపతికి పంపడమో, వివరణ కోసం తిప్పికొట్టడమో చేశారు. ఒక బిల్లును అయితే ఏకంగా తిరస్కరించారు. ప్రభుత్వం కోర్ట్‌కు వెళితే గవర్నర్ తన ఆప్షన్స్ ను ఉపయోగించుకున్నారు? తన దగ్గర ఉన్న బిల్లులను అన్నింటినీ ఆమోదించకుండా వివిధ మార్గాలను ఎంచుకున్నారు. దీంతో ఇప్పుడు రాజ్‌భవన్‌లో పెండింగ్ బిల్లులు ఏవీ లేవని అనిపిస్తున్నా?ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. గవర్నర్ అన్ని విధాలా తన విచక్షణాధి ,కారాలను ఉపయోగించుకున్నారు. ప్రభుత్వం కోర్ట్‌కు వెళ్ళి గవర్నర్ దగ్గర ఉన్న బిల్లులను బయటకు తేవడంలో సక్సెస్ అయినా ఫైనల్‌గా వాటిని ఆమోదింప చేసుకోలేకపోయింది. అందుకే ఆపరేషన్ సక్సెస్.. పేషంట్ డెడ్ అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# శ్వేత మృతి కేసులో మరో ట్విస్ట్- అడపడుచు భర్తపై తీవ్ర ఆరోపణలు

**విశాఖ**

విశాఖ మహిళ శ్వేత మృతి కేసులో రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పుడు తాజాగా శ్వేత తల్లి చేసిన ఆరోపణలు సంచలనంగా మారుతున్నాయి. ఆ ఆరోపణలతోనే ఆమె పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఆ కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు. వరుసకు అన్న అయ్యే ఆడపడుచు భర్త తనపై కన్నేశాడని శ్వేత తరచూ చెప్పేది అంటున్నారు ఆమె తల్లి. లైంగికంగా వేధించేవాడని ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై చాలా సార్లు ఇంట్లో గొడవలు జరిగాయన్నారు. అత్తింటి వాళ్లు ఎవరూ శ్వేతకు మద్దతుగా నిలవలేదని... దీంతో వేధింపులు మరింత రెట్టింపు అయినట్టు చెబుతున్నారు. ఇదే యాంగిల్‌లో విచారణ చేసిన పోలీసులకు మరికొన్ని విషయాలు తెలిసినట్టు సమాచారం. ఇప్పటికే శ్వేత మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన పోలీసులు... ఇది అనుమానాస్పద మృతిగానే కేసు రిజిస్టర్ చేసి విచారిస్తున్నారు. కేజీహెచ్‌లో ముగ్గురు వైద్యుల బృందంతో ఈ పోస్టుమార్టం నిర్వహించారు. ఆడపడుచు భర్త లైంగిక వేధింపుల విషయంలో కొన్ని ప్రాథమిక నివేదిక లభించినట్టు తెలుస్తోంది. విశాఖ ఆర్కే బీచ్‌లో అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించిన ఇరవై నాలుగేళ్ల శ్వేత మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. అత్తింటివారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నందున ఆమె కన్నవారే అంతిమసంస్కరణలు నిర్వహించారు. కేసులో ఇప్పటి వరకు లభించిన ఆధారాలతో శ్వేత ఆడపడుచు భర్తపై లైంగిక వేధింపుల కేసు, అత్త, ఆడపడుచుపై వరకట్న వేధింపుల కేసులు పెట్టినట్టు పోలీసులు తెలిపారు. ఆ దిశగానే విచారణ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో శ్వేత భర్త, అత్తామామ, ఆడపడుచు, ఆమె భర్త కూడా ఉన్నారు. శ్వేత అనుమానాస్పద మృతిపై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో శ్వేత తల్లి ఆరోపణల మేరకు, సూసైడ్ లెటర్ ఆధారంగా ఆమె.. భర్త, అత్త, మామ, ఆడపడుచు భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. పోలీసులు శ్వేత ఆడపడుచు భర్తపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. మరోవైపు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో మరో ఊహించని మలుపు చోటుచేసుకుంది. శ్వేతను ఆమె భర్త మణికంఠ, అత్తమామలు, ఆడపడుచు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తే, మణికంఠ సోదరి భర్త సత్యం లైంగిక వేధింపులకు గురి చేసినట్లు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆమె తల్లి రమ ఫిర్యాదు చేశారు. ఒకటి రెండు సార్లు శ్వేతను ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మణికంఠ సోదరి భర్తపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. అత్త, ఆడపడుచులపై వరకట్న వేధింపుల కేసు కట్టి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.శ్వేత మృతదేహాన్ని ఆమె తల్లి, బంధువులకు అప్పగించగా.. కాన్వెంట్ కూడలి సమీపంలోని చావులమదుం శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. రద్దీగా ఉండే బీచ్ రోడ్‌లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో.. దర్యాప్తు ముందుకు సాగడం లేదు. శ్వేత ఏ సమయంలో ఎక్కడ ఉంది అనే అంశాలపై పోలీసులకు స్పష్టమైన అవగాహన రావడం లేదు. దీనివల్లే ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేక పోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో పోస్టుమార్టం నివేదికతో పాటు ఆమె సెల్‌ఫోన్ కీలకంగా మారింది. ప్రస్తుతం ఆమె కాల్‌డేటాను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇలా పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గిరిజనులను అడ్డుకున్నఅటవీశాఖ అధికారులు

**కామారెడ్డి :**

మాచారెడ్డి మండలంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పాత ఎల్లంపేట, దుర్గమ్మ గుడి తండా సమీపంలో అటవి భూమిని చదును చేస్తున్న గిరిజనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. దీంతో తండావాసులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తండా వాసులు చదును చేస్తున్న ట్రాక్టర్లను తీసుకుని పారిపోయారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది. అటవీ అధికారులను తండా వాసులు నిర్బంధించారు. అక్కడ డ్యూటీలో ఉన్న బీట్ ఆఫీసర్ ప్రశాంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీట్ ఆఫీసర్ ఉన్నతాధికారులకు అక్కడ పరిస్థితిని వివరించారు. దీంతో స్థానిక సెక్షన్ ఆఫీసర్ పవన్ తన సిబ్బందితో సంఘటన ప్రదేశానికి చేరుకుని తండా వాసులను చెల్లాచెదురు చేశారు. విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై మాచారెడ్డి డిప్యూటీ రేంజ్ రమేష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కాగా మాచారెడ్డి మండలంలో గత కొంతకాలంగా అటవీ భూములను ఆక్రమిస్తూ ఆ పరిసర ప్రాంత రైతులు, గిరిజనులు సాగు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాత ఎల్లంపేట గ్రామ పరిధిలో భూములను పరిశీలించేందుకు అటవిశాఖ సిబ్బంది వెళ్లారు. చదును చేస్తున్న గిరిజనులను ప్రశ్నించారు. ఈ క్రమంలో గిరిజనులు -అటవీ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూములను సాగు చేస్తున్నారని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. దీంతో గిరిజనలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సిబ్బందిపై తిరగబడి.. నిర్బంధించారు. దీంతో సిబ్బంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరుగుతోంది.

# వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు

**తిరుపతి,**



వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర ఇంధనశాఖా మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఎపిఎస్పిడిసిఎల్, ఎపి ట్రాన్స్ కో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ మెరుగవడంతో వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. వినియోగదారుల సమస్యలకు సంబంధించి సర్కిల్, డివిజన్ స్థాయిల్లో తరచూ సమీక్షలను నిర్వహించి, ఆ సమస్యల్ని అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, రైతులు అడిగిన వెంటనే విద్యుత్ సర్వీసులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులు బేషుగ్గా వున్నాయని పేర్కొన్నారు. జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు పూర్తవుతున్న భవనాలకు విద్యుత్ సర్వీసులను సకాలంలో మంజూరు చేయాలన్నారు. సంస్థ పరిధిలో సబ్-స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అలాగే వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డిస్కమ్ పరిధిలో తరచూ విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వినియోగదారులను నాణ్యమైన విద్యుత్తును అందించడంతో పాటు విద్యుత్ పంపిణీ నష్టాలను కూడా తగ్గించేందుకు అవకాశం వుంటుందన్నారు. సంస్థ పరిధిలో పారిశ్రామిక వినియోగదారులకు కూడా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని, వినియోగదారులు అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్ ను మంజూరు చేయాలని సూచించారు. విద్యుత్ బకాయిల వసూళ్ళకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగదారుల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు వీలుగా సబ్-స్టేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎపిఎస్పీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మాట్లాడుతూ సంస్థ పరిధిలో సబ్-స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామన్నారు. సబ్-స్టేషన్ల నిర్మాణ వ్యయాన్ని కూడా తగ్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సంస్థ పరిధిలో రైతులు వ్యవసాయ విద్యుత్తు సర్వీసుకు దరఖాస్తు చేసినవెంటనే త్వరితగతిన సర్వీసును మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్తు ప్రమాదాల నివారణ, విద్యుత్తు పొదుపు అంశాలపై వినియోగదారుల అవగాహనా సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇక విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు వీలుగా లైన్లను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రమాదం జరిగేందుకు అవకాశం వున్న చోట్ల వెంటనే మరమ్మతు పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో సబ్-స్టేషన్లలో విద్యుత్తు సరఫరా ఆగిపోయే విధంగా అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో పాడైపోయిన, కాలిపోయిన నియంత్రికలను తక్షణమే మార్చేందుకు వీలుగా సరిపడే స్థాయిలో నియంత్రికల నిల్వలు వున్నాయన్నారు.

# టీఎస్‌పీఎస్సీ కేసులో హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ :**


టీఎస్‌పీఎస్సీ కేసులో హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు ఏసీపీ నర్సింగరావు హాజరయ్యారు. టీఎస్‌పీఎస్సీ కేసు దర్యాప్తు ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. విచారణపై రిపోర్ట్ జూన్ 5లోపు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. సిట్ ఇచ్చిన నివేదికపై న్యాయస్థానం సంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ ఆలస్యంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఇంకా రాలేదని.. కొంత ఆలస్యం అవుతుందని ఏజీ చెప్పారు. ప్రస్తుత దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. సిట్ దర్యాప్తు కొంత వరకూ సంతృప్తిగా ఉందని హైకోర్టు అభిప్రాయ పడింది. అయితే దర్యాప్తు వేగంగా జరగడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. జూన్ 5న తదుపరి దర్యాప్తు పురోగతి నివేదిక



ఇవ్వాలని సిట్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఎప్పటి లోపు దర్యాప్తు పూర్తి చేస్తారని సిట్‌ను హైకోర్టు ప్రశ్నించింది. సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి రిపోర్ట్ రావాల్సి ఉందని ఏజీ తెలిపారు. దర్యాప్తు మధ్యలో ఉన్నందున ఎలాంటి ఉత్తర్వులు ఇప్పుడు ఇవ్వలేమని హైకోర్టు తెలిపింది. టీఎస్పీఎస్సీలో ఉన్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరినీ విచారించారా? అని ప్రశ్నించింది. సిట్ దర్యాప్తు మెల్లగా నడుస్తున్నట్టు అనిపిస్తోందని పేర్కొంది. పేపర్ లీకేజీ కేసులో ప్రధాన నిందితుడిగా ప్రవీణ్ గ్రూప్ 1 రాసేందుకు కమిషన్ అనుమతి పొంది ఎన్ఓసీ తీసుకున్నాడని హైకోర్టుకు ఏసీపీ నర్సింగ్ రావ్ తెలిపారు. ఏ – 16 ప్రశాంత్ రోల్ ఏంటని హైకోర్టు అడిగింది. దాక్యా నుంచి డబ్బులు పెట్టి పేపర్ కొన్న వాళ్లు మళ్లీ ఎవరికైనా అమ్మారా? అని హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణను జూన్ 5కు వాయిదా వేసింది.

# వరుస సినిమాలతో జనసేనాని బిజీ బిజీ

**విజయవాడ :**



పవన్ కల్యాణ్.. ఏపీ రాజకీయాలు ఆయన చుట్టూ తిరగని రోజు లేదు. అధికార పార్టీ అయినా.. ప్రతిపక్షమైనా? ఆయన కలుస్తానంటే కాదనే వాళ్లు లేరు. ఆయన అవునంటే ఏం జరిగిందో? కాదంటే ఏం జరిగిందో.. ఏపీలో అందరి కన్నా టీడీపీకి బాగా తెలుసు. 2014లో కలిసి పోటీ చేశారు. ఏపీలో అధికారంలోకొచ్చారు. అదే టీడీపీ 2019లో కాదని వదిలేసింది. అధికారం కూడా ఆ పార్టీని వదిలేసింది. అందుకే రాబోయే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అంత ప్రియారిటీ ఇస్తున్నారు. ఏపీ రాజకీయాల్లో ఆయనకు ప్రియారిటీ ఎక్కువగానే ఉంది? ఏపీలో ప్రధాన పార్టీల గెలుపు ఓటముల్ని తారుమారు చెయ్యగల ప్రభావం ఉంది.. జనసేన కార్యకర్తలు ఊహిస్తున్నట్టు అన్నీ కలిసొస్తే అధికారంలోకి రావచ్చన్న ఆశా? ఉంది. మరి అందుకు తగ్గ యాక్షన్ ప్లాన్ ఉందా..? అన్నదే ఇప్పుడు ప్రశ్న.ఏపీలోని ప్రధాన పార్టీలు అన్ని ఇప్పటికే ఎలక్షన్ మూడ్‌లోకి వచ్చేస్తున్నాయి. అధికారంలో ఉన్న వైసీపీ ఫుల్ జోష్‌లో ఉంది. గడప గడపకు కార్యక్రమాలు, ఇంటింటికీ స్టికర్లు, సభలు, సమావేశాలతో హోరెత్తిస్తోంది. ఛాన్సొచ్చినప్పుడల్లా సీఎం జగన్.. ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నారు. ఏపీ ప్రజలకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చెయ్యని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామంటూ గణాంకాలతో సహా చెబుతున్నారు. పార్టీ నేతలతో రివ్యూ మీటింగ్లు, నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు? మొత్తంగా గ్రాస్ రూట్ నుంచే ఎన్నికల కోసం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టి చాలా రోజులయ్యింది. నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యే విషయంలో వెనకబడ్డ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలకు ఇప్పటికే జగన్ గట్టి వార్నింగ్‌లు కూడా ఇచ్చేశారు. చంద్రబాబు ప్రాతినిధ్యంవహిస్తున్న కుప్పంతో సహా 'వై నాట్ 175' అంటూ పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేసేశారు.ప్రతిపక్షం టీడీపీ గురించి స్పెషల్‌గా చర్చించక్కర్లేదు. చంద్రబాబు సభలతో అధికార పార్టీపై విరుచుకుపడుతుంటే.. కొడుకు లోకేష్ ఇప్పటికే 1000 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర పూర్తి చేసి ఆన్ ద వేలో ఉన్నారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం పుణ్యమా అని చాలా రోజుల తర్వాత ఏదో ఒక రూపంలో సక్సెక్ అన్న మాట విన్న టీడీపీ ఇప్పుడు మరింత జోష్‌లో ముందుకెళ్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌తో.. 'వై నాట్ పులివెందుల' అంటూ వైసీపీ నినాదానికి కౌంటర్ ఇస్తోంది టీడీపీ.ప్రస్తుతానికి ఏపీలో బీజేపీ ఎంత మేర ప్రభావం చూపుతుందో ఆ పార్టీ లీడర్లతో సహా అందరికీ ఓ అంచనా ఉన్నప్పటికీ.. ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సై అంటూ కార్యాచరణ కూడా ప్రకటించింది. కిరణ్ కుమార్ కి కాషాయ కండువా కప్పి ఎన్నికల కోసం ఏపీలో చేరికలను షురూ చేస్తున్నట్టు బీజేపీ హింట్ ఇచ్చేసింది. టీడీపీ, వైసీపీ రెండూ దొందూ దొందే అంటూ బీజేపీ నేతలు ఆ పార్టీలకు సమదూరం పాటిస్తూ దూసుకు పోతున్నాయి. ఏపీలో రాజకీయ ప్రత్యామ్నాయం తామేనని ధీమాగా చెబుతున్నారు ఆ పార్టీ నేతలు.ఆ రకంగా.. ప్రధాన పార్టీలు ఎవరి స్టైల్లో వాళ్లు వచ్చే ఎన్నికల కోసం వార్ మొదలుపెట్టేశాయి. మరి ఏపీలో ఎలాగైనా అధికారంలోకి రావాలని 9 ఏళ్ల నుంచి పోరాడుతున్న పవన్ కల్యాణ్ ఎక్కడున్నారు? ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఫుల్ టైం పాలిటిక్స్‌కి టైం స్పెండ్ చేస్తున్నారా..? ఈ విషయం అందరి కన్నా ఆయన అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు బాగా తెలుసు. ఒకప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పి ఫుల్ టైం పొలిటీషన్‌గా స్థిరపడిపోతానని ప్రకటించినప్పటికీ.. తర్వాత తర్వాత అనేక కారణాల వల్ల మళ్లీ సినిమాలు కూడా చెయ్యడం మొదలెట్టారు. సిల్వర్ స్క్రీన్‌పై సక్సెస్‌ను ఎంజాయ్ చేశారు. చేస్తున్నారు కూడా.. మరి పాలిటిక్స్‌లో ఎప్పుడొస్తుంది ఆ సక్సెస్. ఇంకా ఎన్నికలకు గట్టిగా ఏడాది కూడా లేదు. మరి ఏమిటి ఆయన ప్లాన్ అన్నది అర్థంకావడం లేదు.చేతులో చూస్తే ఇంకా నాలుగు సినిమాలున్నాయి. అన్నీ షూటింగ్ దశలోనే ఉన్నాయి. అందులో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రిలీజ్‌కి ముహూర్తం పెట్టేసినా.. ఇంకా క్రిష్ దర్శకత్వంలోని హరిహర వీరమల్లు, సముద్రఖని డైరక్షన్లో వినోదాయ సిత్తం, సుజిత్ దర్శకత్వంలో ఓజీ ఇలా మొత్తం 3 సినిమాలున్నాయి. క్షణం తీరిక లేకుండా వాటిని శరవేగంగా పూర్తి చేయడంలో పవన్ బిజీ బీజీగా ఉన్నారంటూ ఆయన ఫ్యాన్ పేజెస్‌లో రకరకాల షెడ్యూల్స్ వైరల్ అవుతున్నాయి. ఒక్క నిమిషం కూడా వేస్ట్ చెయ్యకుండా షెడ్యూల్ మీద షెడ్యూల్ పెట్టుకొని వాటిని ఫినిష్ చేసే పనిలో ఉన్నారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఉన్న సినిమాలు త్వరగా పూర్తి చెయ్యాలన్న ఆయన కమిట్మెంట్‌ను ఎవ్వరూ కాదనరు. అలా చెయ్యాలి కూడా. అభిమానులు కోరుకునేది అదే. కానీ మరి ఆయన్ను నమ్ముకున్న పార్టీ కార్యకర్తల పరిస్థితేంటి..? మిగిలిన పార్టీలన్నీ ఓట్లు కోసం వేట మొదలెట్టేసినా పవన్ కల్యాణ్ ఇంకా మేకప్- ప్యాకప్ అంటూ కెమెరా చుట్టూ తిరుగుతుంటే ఎలా..?ఆయన ఫైట్ మొదలుపెడితే.. ఆన్ స్క్రీన్ అయినా.. ఆఫ్ స్క్రీన్ అయినా సూపర్ హిట్టే? అది ఇప్పటం కావచ్చు.. అమరావతిపై కావచ్చు.. ఇసుక మాఫియా పేరుతో ఫైట్ కావచ్చు. వారాహి వెహికల్ విషయంలో ప్రత్యర్థులు పంచ?లు వేసినప్పుడు కావచ్చు. కానీ సమస్యల్లా? ఆయన ప్రత్యర్థులు ఎగతాళి చేసినట్టు? అప్పుడప్పుడు కనిపించి వెళ్లిపోతూ ఉండటమే ఏపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నాయకులు కాంట్రాక్టులు చేస్తే తప్పులేనప్పుడు.. ఓ యాక్టర్‌గా తాను సినిమాలు చెయ్యడం ఎలా తప్పవుతుందని పవన్ గతంలోనే చెప్పారు. పవన్ వెర్షన్ ముమ్మాటికీ రైటే కావచ్చు.. కానీ ఎన్నికల టైం దగ్గరపడుతోంది కదా? ఇంకా పవన్ కథన రంగంలోకి దిగకపోవడమే ఇప్పుడు సగటు కార్యకర్త ఆందోళన.నిన్న మొన్నటి వరకు బీజేపీ పెద్దలిచ్చే రూట్ మ్యాప్ కోసం వెయిటింగ్ అన్నారు. ఆ తర్వాత టీడీపీ ఎంటరయ్యేసరికి రెండు పార్టీల మధ్య కావాల్సినంత దూరం పెరిగింది. ఆ విషయం ఎవరో చెబితే ఏపీ జనం నమ్మేవారు కాదేమో.. కానీ సాక్షాత్తు ఏపీ బీజేపీ నేతలే మీడియా ముందుకొచ్చి ఇద్దరి మధ్య ఫ్రెండ్షిప్ ఉన్నా లేనట్టుగానే ఉందని ఆక్రోశించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే పవన్ ఢిల్లీ వెళ్లడంతో కమలనాథులతో కయ్యం కాస్త చల్లారిపోయినట్టే కనిపించింది. ఢిల్లీలో బీజేపీ నేతలు పవన్‌కు ఏం రూట్ మ్యాప్ ఇచ్చారో కానీ.. ఆ తర్వాత నుంచి ఆయన సైలెంట్‌గా సినిమాలు పూర్తి చెయ్యడంలో తెగ బీజీ అయిపోయారుపూజలతో ఆగిపోయిన వారాహి యాత్ర ఎంత వరకు వచ్చిందో తెలియదు? ఎంత వేగంగా పూర్తి చేసినా చేతులో ఉన్న నాలుగు సినిమాలు పూర్తి చెయ్యడానికి ఇంకా కనీసం 3 నెలలైనా పడుతుంది. అప్పటికి ఎన్నికలకు 6-7 నెలలకు మించి పెద్దగా టైం కూడా ఉండదు. పోనీ ఆయన కాకపోతే? పార్టీని జనాల్లోకి ఆయన రేంజ్‌లో తీసుకెళ్లే నేతలు ఎవ్వరైనా పార్టీలో ఉన్నారా అంటే అదీ లేదు. నాదెండ్ల మనోహర్ అయినా.. అన్న నాగేంద్రబాబైనా పవన్ ఉన్నప్పుడు పవర్ జనరేటర్స్. వినడానికి కాస్త కష్టమనిపించినా అది జగమెరిగిన నిజం.సాధారణంగా జనసేన అఫీషియల్ యూట్యూబ్‌లో వాళ్ల పార్టీ నేతల అధికారిక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేస్తూ ఉంటారు. అందులో చూస్తే రెండు రోజుల క్రితం నాదెండ్ల మనోహర్ భీమవరంలో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కనిపించిన వీడియో ఉంది. అంతకు ముందు సరిగ్గా 12 రోజుల క్రితం కర్నూలులో జరిగిన రాయలసీమ రీజియన్ మీటింగ్లో దర్శనమిచ్చిన వీడియో కూడా ఉంది. ఇక నాగబాబు విషయానికి వస్తే వారం క్రితం నిర్వహించిన ఓ ఇఫ్తార్ విందులోనూ అంతకు ముందు వారం క్రితం ఆయన్ను జనసేన ప్రధాన కార్యదర్శిగా నియామకం జరిగిన తర్వాత ఓ వీడియోలో కనిపించారు. పవన్ కల్యాణ్ ఇటీవల పాల్గొన్న సభ, సమావేశం ఏదైనా ఉందంటే అది వరంగల్ నిట్‌లో ఇచ్చిన గెస్ట్ లెక్చర్ మాత్రమే. జనసేనలో ప్రముఖులుగా భావించిన మిగిలిన నేతలు అప్పుడప్పుడు టీవీ చర్చల్లో కనిపించడం తప్ప మిగిలిన పార్టీల నేతలు చేసే స్థాయిలో హడావుడి ఉండదు. అందుకు కారణాలు ఏవైనా కావచ్చు. కానీ ప్రత్యర్థి పార్టీలతో సమానంగా ఢీ కొట్టాలంటే ఆ రేంజ్‌లో పని చెయ్యాలి కదా..! అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. మరి రాజకీయంగా పవన్ తదుపరి వేసే అడుగులు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగామారింది.ఏపీలో ఎలాగైనా అధికారంలోకి రావాలనుకుంటున్న ఓ పార్టీ? జనంలోకొచ్చి 9ఏళ్లను పూర్తి చేసుకున్న పార్టీ? ఎన్నికలు ఇంకా ఏడాది కూడా లేని టైంలో ఇంత స్లోగా ఉంటే ఎలా అన్నది.. సగటు జనసేన కార్యకర్తల మాట.పవన్ సినిమాలు పూర్తి చేసేదెప్పుడు? పూర్తి స్థాయిలో యుద్ధం మొదలుపెట్టేదెప్పుడు..? అధికార ప్రతిపక్షాలను ఢీ కొట్టేదెప్పుడు..? జనంలోకి వెళ్లేదెప్పుడు..? ఇవి జనసేన కార్యకర్తలను, పవన్ అభిమానులు తొలిచేస్తున్న ప్రశ్నలు. ఎన్నికలు ముంచుకొస్తున్నందున జనసేనాని వెంటనే కథన రంగంలోకి దిగి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపాలన్నది ఆ పార్టీ సాధారణ కార్యకర్తల ఆశ.. ఆకాంక్ష..

# చివరి 10 రోజులే కీలకం

**బెంగళూరు :**

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల అంశం ఇప్పుడు యావత్ భారత దేశ ప్రజలను ఆకర్షిస్తుంది. గత ఐదేళ్లపాటు కర్నాటక రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్ అనుసరించిన వ్యూహాలను దగ్గరనుంచి పరిశీలించిన వారు.. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కన్నడ ఓటర్లు ఎవరి పట్ల సానుకూలత కనబరుస్తారన్నది ఆసక్తిగా చూస్తున్నారు. 2018 లో జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మ్యాజిక్ మార్కును దాటకపోవడంతో.. ఆ తర్వాత ఐదేళ్లపాటు కన్నడ నాట పలు రాజకీయపరమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారతీయ జనతా పార్టీ.. కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని చీల్చి మరి కర్నాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొన్ని నెలల పాటు క్యాంపు రాజకీయాలతో కొనసాగిన కర్ణాటక పాలిటిక్స్ అప్పట్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా కనిపించాయి. ఎట్టకేలకు కోర్టుల తీర్పులు, వ్యూహాల ఫలితాల కారణంగా గత రెండేళ్లుగా కర్నాటకలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నో మంత్రాంగాల తర్వాత దక్కించుకున్న కర్నాటక పాలనా పగ్గాలను తిరిగి చేపట్టేందుకు తాజా ఎన్నికలలో బిజెపి యధాశక్తి ప్రయత్నిస్తుంది. అయితే వ్యూహాల్లో భాగంగా బిజెపి చాలామంది సిట్టింగులకు మళ్ళీ అవకాశం కల్పించలేదు. అదే సమయంలో సీనియర్ నేతలకు కూడా మొండి చేయి చూపాల్సి వచ్చింది. కన్నడ రాజకీయ దిగ్గజం యడియూరప్ప తన కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం తాను త్యాగాలకు సిద్ధమయ్యారు. పార్టీ అధిష్టానం నిర్దేశించిన పనులకే పరిమితమై పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారు. ఆయన ప్రభావం లింగాయత్‌లపై కచ్చితంగా వుంటుంది. పైకి నర్మగర్భంగా వుంటున్న యడియూరప్ప తమ సామాజిక వర్గానికి అంతర్లీనంగా ఎలాంటి సందేశం పంపుతారన్నదిపుడు కీలకం. ఆయన పార్టీ పట్ల విధేయతను కొనసాగిస్తే లింగాయత్ సామాజిక వర్గం బిజెపిని వీడదు. లేకపోతే బిజెపి భారీ మూల్యాన్నే చెల్లించుకోవాల్సి వస్తుంది. యడియూరప్ప సంగతిలా వుంటే.. గతంలో ముఖ్యమంత్రి పదవినిచ్చిన బిజెపి అధిష్టానం? తాజా ఎన్నికల్లో తనకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో జగదీష్ షట్టర్ లాంటి సీనియర్ నేతలు పార్టీని వీడిపోయారు. కర్నాటక కోస్టల్ ఏరియాలో తమకు బాగా పట్టున్న ప్రాంతంలో ఇప్పుడు బిజెపి కొంత బలహీనంగా కనిపిస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే తాజాగా వెల్లడైన ప్రీపోల్ సర్వేలు కర్నాటకలో మరోసారి హంగ్ అసెంబ్లీని సూచిస్తున్నాయి. టీవీ9-సి ఓటర్ సర్వే మినహాయించి మిగిలిన అన్ని సర్వేలు కర్నాటకలో హంగ్ అసెంబ్లీ ఏర్పడబోతోందని చాటాయి. టీవీ9-సి ఓటర్ సర్వే మాత్రం మిగిలిన సర్వేలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ దక్కుతుందని అంచనా వేసింది. టీవీ9-సీ ఓటర్ సర్వే ప్రకారం తాజా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 106 నుంచి 116 స్థానాలు, భారతీయ జనతా పార్టీ 79 నుంచి 89 స్థానాలు, జెడిఎస్ పార్టీ 24 నుంచి 34 స్థానాలను గెలుచుకుంటాయని వెల్లడించింది.224 అసెంబ్లీ స్థానాలు ఉన్న కర్నాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 113 మ్యాజిక్ మార్కును దాటాల్సిన అవసరం ఉంది. అయితే తాజాగా వివిధ జాతీయ మీడియా సంస్థలు వెల్లడించిన సర్వేల ప్రకారం చూస్తే అక్కడ ఏ పార్టీ కూడా మేజిక్ మార్క్ అయిన 113 నెంబర్ను దాటే సంకేతాలు కనిపించడం లేదు. ప్రస్తుత ఎన్నికల్లో కర్నాటకలో బిజెపి, కాంగ్రెస్, జేడీఎస్ మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. ఇందులో జెడిఎస్ దక్షిణ కర్నాటక ప్రాంతంలో కొన్ని జిల్లాలకే పరిమితం కాగా కాంగ్రెస్, బిజెపి మాత్రం నువ్వా నేనా అన్నట్లుగా పోరాడుతున్నాయి. చాలా అసెంబ్లీ నియోజకవర్గాలలో సై అంటే సై అని తలబడుతున్నాయి. అయితే తాజాగా వెల్లడైన సర్వే గణాంకాలు మూడు పార్టీలను కొంత నిరాశలో పడేసినట్లు కనిపిస్తోంది. ఏ పార్టీకి మెజార్టీ రాబోదని ఈ సర్వేలు వెల్లడించడంతో మే 13 ఎన్నికల ఫలితాల తర్వాత జెడిఎస్ పార్టీ రోల్ ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. జేడీఎస్ మరోసారి కింగ్ మేకర్ కాబోతోందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోను ఇలాంటి ఫలితాలే రాగా కాంగ్రెస్, జెడిఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే ఆ ప్రభుత్వం ఎంతో కాలం కొనసాగలేదు. బిజెపి నెలల తరబడి సాగించిన మంత్రాంగంతో సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయి, బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. ప్రస్తుతం అధికార పార్టీగా బిజెపి ఈ ఎన్నికల్లో తలపడుతుంది. సిట్టింగ్ సీఎం బసవరాజ్ బొమ్మైకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి.వివిధ సంస్థలు నిర్వహించిన ప్రీ పోల్ సర్వేలను పరిశీలిస్తే? ది ఏషియా నెట్ సువర్ణ న్యూస్ జన్‌కీ బాత్ సర్వే ప్రకారం బిజెపి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించబోతోంది. బీజేపీకి 98 నుంచి 109 సీట్లు, కాంగ్రెస్ పార్టీకి 89 నుంచి 97 సీట్లు, జేడీఎస్ కు 28 నుంచి 39 సీట్లు దక్కుతాయని ది ఏషియానెట్ సువర్ణ న్యూస్ జన్‌కీ బాత్ సర్వే వెల్లడించింది. ది న్యూస్ ఫస్ట్ మాట్రిజ్ సర్వే ప్రకారం బిజెపి 96 నుంచి 106 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 84 నుంచి 94 స్థానాలు, జెడిఎస్ పార్టీ 29 నుంచి 34 స్థానాలు దక్కించుకోనున్నాయి. విస్తారా న్యూస్ సౌత్ పీపుల్ సర్వే ప్రకారం బిజెపికి 88 నుంచి 93 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 84 నుంచి 90 స్థానాలు, జెడిఎస్ పార్టీకి 23 నుంచి 26 స్థానాలు దక్కుతాయి. ది సౌత్ ఫస్ట్ చేపట్టిన సర్వే ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 95 నుంచి 105 స్థానాలు, బిజెపి 90 నుంచి 100 స్థానాలు, జెడిఎస్ పార్టీకి 25 నుంచి 30 స్థానాలు గెలుచుకుంటాయి. అయితే ఈ మీడియా, సర్వే సంస్థ లేవి కన్నడ నాట ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభావం ఏ మేరకు ఉంటుంది అన్నది తమ సర్వే నివేదికల్లో వెల్లడించకపోవడం విశేషం. నిజానికి నెల




రోజుల క్రితం వెల్లడైన ఒపీనియన్ పోల్ సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని పలు సంస్థలు అంచనా వేశాయి. కానీ ఎన్నికల నోటిఫికేషన్ విలువడి, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత గాలి దిశ మారినట్లు తాజా ప్రీపోల్ సర్వేలు చాటుతున్నాయి. మే 8వ తేదీ నాటికి ఎన్నికల ప్రచారం ముగియనున్నది. దాంతో ఈ పది రోజులు ఎన్నికల ప్రచారం, రాజకీయ వ్యూహ ప్రతివ్యూహాలు అత్యంత కీలకం కాబోతున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అధినేతలంతా కర్నాటకపై దృష్టి సారించిన నేపథ్యంలో వచ్చే పది రోజుల్లో ఓటరు నాడి ఏ మేరకు మారుతుంది అన్నది చర్చనీయాంశంగా కనిపిస్తోంది. ఏఐసిసి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కన్నడ నాయకుడు మల్లికార్జున ఖర్గేకు ఇవి తొలి పెద్ద ఎన్నికలు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీకి విజయం కట్టబెట్టడం ద్వారా తన నాయకత్వ పటిమను ఖర్గే చాటుకోవాల్సిన అగత్యం ఆయనకుంది. అయితే ఆయన ప్రభావం ఉత్తర కన్నడ జిల్లాలకు మాత్రమే పరిమితం అన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతోపాటు బిజెపి కీలక నేతలంతా కర్నాటకలో తరచూ పర్యటిస్తున్నారు. 50 మందితో బిజెపి స్టార్ క్యాంపెయినర్లను నియమించి, వారికి నియోజకవర్గాల వారీగా బాధ్యతలప్పగించింది. వారంతా ప్రచారంలో చురుకుగా పాలుపంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే పది రోజుల్లో ఓటరు అభిప్రాయాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది వేచి చూడాలి.

# సమంత బర్త్ డే స్పెషల్ ఖుషీ పోస్టర్



టాలెంటెడ్ అండ్ బ్యూటీఫుల్ యాక్ట్రెస్ సమంత.. వైవిధ్యమైన చిత్రాలతో దూసుకుపోతోంది. విమెన్ సెంట్రిక్ మూవీస్ తోనూ ఆకట్టుకుంటోంది. రీసెంట్ గా వచ్చిన యశోద, శాకుంతలం చిత్రాల్లోని నటనతో మెప్పించింది. త్వరలోనే తను ఖుషీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. గతేడాదే రావాల్సిన సినిమా సమంత అనారోగ్య సమస్యల వల్ల ఆలస్యమైంది. విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు.

లేటెస్ట్ గా సమంత బర్త్ డే సందర్భంగా ఖుషీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది మూవీ టీమ్. చూడగానే ఆకట్టుకునేలా ఉన్న ఈ స్టిల్ లో సమంత ఐడి కార్డ్ వేసుకుని ఏదో సాఫ్ట్ వేర్ ఆఫీస్ లోకి వెళుతున్నట్టుగా ఉంది. తన లుక్ బర్త్ డే మూడ్ కు తగ్గట్టుగా చాలా జాయ్ ఫుల్ గా కనిపిస్తోంది. ఈ సందర్భంగా తనకు విజయ్ దేవరకొండతో పాటు పలువురు సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ చెబుతూ పోస్టర్ ను అభినందిస్తున్నారు.ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటోన్న ఖుషీ చిత్రాన్ని ఈ యేడాది సెప్టెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# 'సైంధవ్' జాస్మిన్‌గా ఆండ్రియా జెర్మియా



విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్ మూవీ 'సైంధవ్' కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలలో నటించనున్నారు. ఈ కీలక పాత్రల కోసం దర్శకుడు పెర్ఫార్మర్స్ ను ఎంపిక చేసుకున్నారు. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిక్ ఈ చిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫిమేల్ లీడ్ గా నటిస్తోంది. ఇటీవలె రుహాని శర్మ పాత్రను డాక్టర్ రేణు గా పరిచయం చేశారు.

ఈరోజు ఈ సినిమాలో మరో కీలక పాత్రను పరిచయం చేశారు మేకర్స్. బ్యూటీఫుల్ అండ్ టాలెంటెడ్ ఆండ్రియా జెర్మియా ఈ చిత్రంలో జాస్మిన్ పాత్రలో నటిస్తున్నారు. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో చేతిలో తుపాకీతో ఇంటెన్స్ లుక్ తో కనిపించింది ఆండ్రియా. పోస్టర్ లో స్పోర్ట్స్ బైక్‌ను కూడా గమనించవచ్చు.

# మే 26న హిలేరియస్ ఎంటర్‌టైన్మెంట్‌ను అందించటానికి వస్తోన్న 'మెన్ టూ'




నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటశాల రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తోన్న చిత్రం 'చమెన్ టూ'. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 26న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా.. నిర్మాత మౌర్య సిద్ధవరం మాట్లాడుతూ "'మెన్ టూ' అనే ఫుల్ ఫన్ రైడర్‌లా ఉంటుంది. ఆడియెన్స్‌కు ఎంటర్‌టైన్మెంట్ పరంగా ఫుల్ మీల్స్‌లాంటి సినిమా. మంచి టీమ్ చేసిన ప్రయత్నం. ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సినిమాను మే 26న థియేటర్స్‌లో మిమ్మల్ని పలకరించబోతున్నాం" అన్నారు.

చిత్ర దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి మాట్లాడుతూ "హ్యాష్ ట్యాగ్ మెన్స్ టూ సినిమాతో ఎవరినో బాధ పెట్టాలనే ఉద్దేశం లేదు. ఓ విషయాన్ని ఓ కోణంలోనే కాకుండా మరో కోణంలో కూడా చూడాలని చెబుతూ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా 'చమెన్ టూ'ను రూపొందిస్తున్నాం. మే 26న భారీగా సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు.

నటీనటులు:
నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, కౌశిక్ ఘంటశాల రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు

# ఉగ్రం టైటిల్ సాంగ్ విడుదల



'నాంది' తో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం' తో వస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలని పెంచింది. అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో పెద్ద హిట్ అందించనున్నారని ప్రమోషనల్ కంటెంట్ భరోసా ఇచ్చింది.ఈ రోజు ఉగ్రం టైటిల్ సాంగ్ ని విడుదల చేశారు మేకర్స్. శ్రీచరణ్ పాకాల ఈ టైటిల్ ట్రాక్ ని హైలీ పవర్ ఫుల్ నెంబర్ గా కంపోజ్ చేశారు. గూస్ బంప్స్ తెప్పించే ఎమోషన్ తో ఈ పాటని స్కోర్ చేసి స్వయంగా అలపించారు. చైతన్య ప్రసాద్ ఈ పాటకు పవర్ ఫుల్ లిరిక్స్ అందించారు. టైటిల్ ట్రాక్ నరేష్ ఉగ్రరూపాన్ని ప్రజెంట్ చేసింది. పాటలో కనిపించిన విజువల్స్ ఇంటెన్సివ్, గ్రిప్పింగ్, స్టన్నింగా వున్నాయి.ఉగ్రం చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు. తూమ్ వెంకట్ కథ అందించగా, అబ్బూరి రవి డైలాగ్స్ రాశారు.వేసవి కానుకగా మే 5న ఉగ్రం థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: అల్లరి నరేష్, మిర్నా

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950